ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఉదయం *

సంపుటి 11 : సంచిక 94 * సికిందరాబాద్ 4—1—1971 సోమవారం * 6 పేజీలు : 12 పైసలు

సూయింగ్ మెషీన్‌లు అన్నింటిలోకి శ్రేష్ఠమయినవి
యెల్లర్ (రిజిస్టర్డ్)
సూయింగ్ మెషీన్
నగదుమీద, హైర్‌పర్చేజ్ పద్ధతిమీద లభ్యమగును
సంప్రదించండి: ఆంధ్ర సూయింగ్ మెషీన్ కంపెనీ
న్యూఖిల్లీ లోపల, హైదరాబాద్, ఫోన్: 44723.

స్త్రీలు!... పురుషులు!!
1971
సంవత్సరంలో మీ కొనుగోళ్ళను
ఇప్పటికే విచ్చేయండి:
తేజూ మల్స్
టెక్స్‌టైల్ ఎంపోరియం
యం. జి. రోడ్, సికింద్రాబాద్

112267

ప్రధాని ప్రతిపాదనల పరిశీలనకు పద్నాలుగుమంది సభ్యులతో ఉపసంఘం

ప్రజాసమితి కార్యవర్గం నేడు తుదినిర్ణయం గైకొనే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 3

తెలంగాణా సమస్యపై ప్రధాని ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు సూచించడానికై ప్రజాసమితి నేడు పద్నాలుగు మంది సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించినది.

డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ వి. బి. రాజు, శ్రీ సూకల రామచంద్రారెడ్డి, శ్రీ ఎన్.బి.గిరి, శ్రీ మదన్‌మోహన్ ఇంకా తొమ్మిది మంది ఈ ఉపసంఘంలో సభ్యులు.

ఈ ఉప సంఘం రేపు సాయంత్రం లోగా తన అభిప్రాయాన్ని ప్రజాసమితి కార్యవర్గానికి నివేదిస్తుందనీ, కార్యవర్గం ఈనిపార్సును పరిశీలించి తిరిగి సర్వసభ్య సమావేశం పరిశీలనకు సమర్పిస్తుందనీ తెలుస్తున్నది.

ప్రజాసమితి కార్యవర్గం నేటి ఉదయం నుంచి రాత్రి వరకు సుదీర్ఘమైన చర్చలు సాగించిన అనంతరం ఉపసంఘాన్ని నియమించాలన్న నిర్ణయం గైకొన్నదని తెలిసినది.

చర్చలలో పాల్గొన్న సభ్యులలో అధిక సంఖ్యాకులు ఎన్నికలలో పోటీ చేయవలసినదని సూచించినట్లు తెలుస్తున్నది.

కొంతమంది సభ్యులు ప్రధాన మంత్రి నుండి ఇదమిత్థమైన హామీని కోరాలని సూచించినట్లు తెలిసినది.

ప్రజాసమితి స్థూలంగా ప్రధాని విధానాలకు అనుకూలంగా ఉంది కాబట్టి అన్ని స్థానాలకు ప్రజాసమితినే పోటీ చేయనీయాలని కొందరు సూచించగా అధికార కాంగ్రెస్, ప్రజాసమితి మధ్య సీట్ల విభజన జరుగాలని మరికొందరు సూచించినట్లు యు. ఎస్. ఐ. తెలుపుతున్నది.

అధికార కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం

రాష్ట్ర అధికార కాంగ్రెస్ సమావేశంలో నేడు అర్ధాంతర ఎన్నికలలో పార్టీ విజయావకాశాలను సమీక్షించారు.

సమావేశంలో పలువురు కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లాపరిషత్ అధ్యక్షులు కూడా పాల్గొన్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ సమావేశం

ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యవర్గం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శాసన సభ్యులు కూడా ఎన్నికలలో తమ విజయావకాశాలను గురించి పరిశీలించేందుకు నేటి సాయంత్రం ఇక్కడ సమావేశమయ్యారు.

ప్రతిపక్ష కాంగ్రెస్, స్వతంత్ర, జనసంఘ్ సంఘటన ఆంధ్ర ప్రాంతంలోని పార్లమెంటు సీట్లు అన్నింటికీ (మొత్తం 27) పోటీ చేయగలదని శ్రీ నీలం సంజీవరెడ్డి పత్రికా విలేకరులతో చెప్పారు. తెలంగాణా ప్రజాసమితి ప్రధాని ప్రతిపాదనలను చర్చిస్తున్నందువల్ల తెలంగాణాలో పోటీ విషయంలో తమ పార్టీ ఇంకా ఏమీ నిర్ణయం గైకొనలేదని ఆయన తెలియజేసారు. ప్రజాసమితి చర్చల నుండి నిర్దుష్టమైన అభిప్రాయాలు వెల్లడైన అనంతరం తమ పార్టీ తగు చర్యలు గైకొంటుందని ఆయన వివరించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్, స్వతంత్ర పార్టీల సంఘటన తమిళనాడు ఆంధ్రలలో సత్ఫలితాలను సాధిస్తుందని విశ్వసిస్తున్నట్టు శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

తమ సంఘటనకు సంబంధించి సంతవరకు రద్దయిన లోక్‌సభలో సభ్యులుగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తారని ఆయన వెల్లడించారు.

పార్టీలో కొందరు బయట ఉండి పని చేయవలసి ఉన్నందున లోక్‌సభకు పోటీ చేయరాదని తాను తుది నిర్ణయం గైకొన్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి పార్టీ కార్యకర్తలకొసం కృషి సల్పాలని సమావేశంలో సభ్యులందరూ భావించారని ప్రతిపక్ష కాంగ్రెస్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య తెలియజేసారు. సంజీవరెడ్డి పైన్రిని సభ్యులందరూ హర్షించారని ఆయన అన్నారు.

జనవరి 16 నుండి తాను ఆంధ్ర ప్రాంతంలో పర్యటిస్తానని శ్రీ సంజీవరెడ్డి తెలియజేసారు.

10 నాటికి స్వతంత్ర పార్టీ అభ్యర్థుల జాబితా తయారు

జి. లచ్చన్న వెల్లడి
విజయవాడ, జనవరి 3

స్వతంత్ర పార్టీ రాష్ట్రశాఖ లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలకు తన అభ్యర్థుల జాబితాను ఈ నెల 10న పార్టీ పార్లమెంటరీ బోర్డుకు సమర్పిస్తుంది.

రాష్ట్రశాఖ కార్యవర్గం నేడక్కడ సమావేశమై పార్లమెంటు ఎన్నికలలో అనుసరించవలసిన విధానాన్ని గురించి చర్చించింది.

జనవరి 12వ, 13వ తేదీలలో మద్రాసులో జరిగే సమావేశంలో పార్టీ పార్లమెంటుబోర్డు ఇతర రాష్ట్రాల అభ్యర్థుల జాబితాలతోపాటు ఆంధ్రప్రదేశ్ జాబితాను పరిశీలిస్తుందని స్వతంత్రపార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న పత్రికా విలేకరులతో అన్నారు.

అసెంబ్లీ ఎన్నికలు లేకపోతే పరిస్థితులు విషమించే ప్రమాదం

బెంగాల్‌లో శాంతి భద్రతల విషయమై పి. సి. సేన్ హెచ్చరిక

న్యూఢిల్లీ జనవరి 3 (యు ఎస్.ఐ)

లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలతోపాటు పశ్చిమ బెంగాల్ విధానసభకు ఎన్నికలు జరపని పక్షంలో రాష్ట్రంలో అసంతృప్తి ఆందోళనకరంగా ఉన్న శాంతి భద్రతల పరిస్థితి మరింత దిగజారుతుందని పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు హెచ్చరించారు.

లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలతోపాటు బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయేలేదో స్పష్టంగా తెలియకపోయినప్పటికీ తమ పార్టీ రెండింటికీ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నదని ఆయన తెలియజేసారు.

జనవరి 7 నాటికి అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా? తేల్చుకొనడానికే ఈ ఎన్నికలు

ప్రతిపక్ష పార్టీలకు రాజాజీ హితవు

మద్రాసు, జనవరి 3 (పి.టి.ఐ)

ప్రజాస్వామ్యమో, నియంతృత్వమో ఈ రెండింటిలో ఏది కావాలో తేల్చుకొనడానికి ఈ అర్ధాంతర ఎన్నికలు సువర్ణావకాశమని ప్రజాస్వామ్యంలో విశ్వాసంకల పార్టీలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి అన్నారు. కమ్యూనిజాన్ని ఏరూపంలోనూ భారతదేశం సహించదని స్పష్టంగా పకటించడానికి దగవంతుడు ఈ మహదవకాశాన్ని కల్పించారనిఆయన అన్నారు.

రాజాజీ నేడు జారీచేసిన పత్రికా ప్రకటనలో త్వరలో జరుగనున్న పార్లమెంటు అర్ధాంతర ఎన్నికలపై వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు.

రాజ్యాంగాన్ని తుత్తునియలుచేసి పౌరస్వాతంత్ర్యాలను మంటగలిపి ప్రజాస్వామ్యాన్ని కూలద్రోసి నియంతృత్వాన్ని నెలకొల్పడానికై ఇందిరాగాంధీ గైకొంటున్న చర్యలను ప్రజలు ఆమోదిస్తారో లేదా అనే విషయం తెలుసుకొనడానికై సాగుతున్న [illegible] ఇది మామూలు జనరల్ ఎన్నికలు కావనీ ప్రజాస్వామ్య ప్రియులు [illegible] గమనించి అప్రమత్తంగా వ్యవహరించాలని రాజాజీ అన్నారు.

ప్రతిపక్షాలు తమ మధ్యగల విభేదాలను విస్మరించాలనీ రాజ్యాంగంపైఇందిరా గాంధీ దాడివల్ల ఏర్పడిన ప్రమాదాన్ని ఎదుర్కొనడానికై ఒక్క త్రాటిపై నడవాలని ఆయన ఉద్బోధించారు.

మనదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహనీయులు కృషి మూర్తీభవించిన రూపమే మన రాజ్యాంగము కాబట్టి ఇటువంటి రాజ్యాంగాన్ని ఇందిరా గాంధీ నేడు చెత్తకాగితంగా భావించడం శోచనీయమనీ కమ్యూనిస్టుల సహాయంతో తాను ఈ పని నుంచుంగా నెరవేర్చగలమని ఇందిరా గాంధీ భావిస్తున్నారని రాజాజీ అన్నారు.

రాజ్యాంగాన్ని ప్రజలు చివరకు రక్షించుకొని తీరుతారని రాజాజీ ఆశాభావం వ్యక్తం చేసారు.

మద్రాసులో శాసనసభను రద్దుచేసి లోక్‌సభ ఎన్నికలతోబాటు శాసనసభకు ఎన్నికలుకూడా జరుపాలా వద్దా నిర్ణయించి సిఫార్సుచేసే అధికారాన్ని పార్టీ అధ్యక్షునికీ ప్రధాన కార్యదర్శికీ దఖలు పరుస్తూ డి. యం. కె. జనరల్‌కౌన్సిల్ ఒక తీర్మానాన్ని ఆమోదించినది

అసెంబ్లీని రద్దుచేయడమే ఉత్తమమని పెక్కుమంది సభ్యులు అభిప్రాయపడినారు.

అధికార కాంగ్రెస్

మద్రాసు రాష్ట్రంలో ఇటీవల మునిసిపల్ ఎన్నికల సందర్భంలో డి.యం.కె. నాయకత్వాన ఏర్పడిన పురోగామిక పార్టీల ఐక్య సంఘటన అదేవిధంగా కొనసాగే పక్షంలో అధికారకాంగ్రెసు ఈ రాష్ట్రంలో పీఠంయినన్ని ఎక్కువ సీట్లను పోటీచేస్తుందని సంఘటనలోని మిగిలా పార్టీలను సంప్రదించి వారి సమ్మతి కనీసం 25 నియోజక వర్గాలలోనయినా పోటీ చేయగల అవకాశం ఉన్నదని ఈ పార్టీ తమిళనాడు శాఖ అధ్యక్షుడు శ్రీ స్వామినాథన్ చెప్పారు.

సోదరపార్టీతో ప్రతిపక్ష కాంగ్రెసు రేటాయింపు

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ నేడు స్వతంత్రపార్టీ నాయకుడు రాజాజీతో చర్చలు జరిపిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష కాంగ్రెస్‌పక్షాన పోటీచేసే అభ్యర్థుల విషయం ఇంకా నిర్ణయించలేదనీ ఈనెల 17వ తేదీనాటికి తుదని పూర్తవుతుందనీ చెప్పారు.

సోదర పార్టీలకోసం రేటాయించవలసిన స్థానాలను గురించి నిర్ణయించిన తరువాతనే తమ పార్టీగురించి నిర్ణయం గైకొంటామని శ్రీ కామరాజ్ చెప్పారు.

ఒరిస్సా స్వతంత్ర పార్టీ

ఒరిస్సాలోగల మొత్తం ఇరవై లోక్‌సభ నియోజక వర్గాలలో పోటీచేయాలని రాష్ట్ర స్వతంత్ర పార్టీ నిర్ణయించినదని కార్యదర్శి శ్రీ గౌరీరామ్ మాజీ నేడు భువనేశ్వర్‌లో చెప్పారు.

అస్సామ్ అధికార కాంగ్రెస్

అస్సామ్‌లోని అన్ని లోక్‌సభ నియోజక వర్గాల నుండి పోటీ చేయాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించినది

కేంద్ర మంత్రి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ పోటీ చేయదలచిన బారపేట నియోజక వర్గంనుండి తాముకూడా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు జనసంఘం మితవాద కమ్యూనిస్టుపార్టీలు ప్రకటించాయి.

రాష్ట్రంలో మొత్తం తొమ్మిది పార్లమెంటరీ నియోజక వర్గాలనుండి పోటీ చేయవలసినట్టు మితవాద కమ్యూనిస్టుపార్టీ ప్రకటించినది. రెండు నియోజకవర్గాల నుండి పోటీ చేస్తున్నట్టు జనసంఘం ప్రకటించినది.

పంజాబ్‌లో మూడు పార్లమెంటరీ నియోజకవర్గాల నుండి పోటీచేయవలసినట్టు మితవాద కమ్యూనిస్టుపార్టీ ప్రకటించినది

ఏ పార్టీతో సంబంధం లేకుండా తాను స్వతంత్రంగా తిరిగి అస్సాంలో నియోజకవర్గం నుండి పోటీ చేయబోతున్నట్టు [illegible] నిర్మాత వృద్ధ నాయకుడు శ్రీ [illegible] ప్రకటించారు.

బీహార్‌లో ఎస్.వి.డి.తో బి. కె. డి సర్దుబాటు

పాట్నా జనవరి 3 (యు.ఎస్.ఐ)

లోక్‌సభ అర్ధాంతర ఎన్నికల సందర్భంగా భారతీయ క్రాంతిదళ్ బీహారులో సంయుక్త విధాయక్‌దళ్‌లోని పార్టీలతో ఎన్నికల సర్దుబాటు చేసుకుంటుంది.

నేడు జరిగిన బి. కె. డి. రాష్ట్రశాఖ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం గైకొన్నారు.

బి.కె.డి. బీహారులో 21 లోక్‌సభస్థానాలకు పోటీ చేస్తుందని రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎస్. పి. వర్మ తెలియజేసారు.

అడ్వర్టయిజ్‌మెంట్లపై అధికార కాంగ్రెస్ ఒత్తిడి ఆరోపణ ఖండన

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎస్.ఐ)

వచ్చే లోక్‌సభ ఎన్నికలపై బిల్లా కాంగ్రెస్ ప్రచురించే విశేష సంచికలకు వ్యాపార ప్రకటనలను ఇవ్వవలసినదిగా ప్రభుత్వ రంగ పరిశ్రమలపై తమ పార్టీ ఒత్తిడితెస్తున్నదనే ఆరోపణను అధికార కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హెచ్.ఎస్. బహుగుణ నేడు నిరాకరించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ జనసంఘ్ ఎస్.ఎస్.పి. ఐక్యసంఘటన

కనీస కార్యక్రమం అంగీకారం సమస్యపై స్వతంత్రపార్టీ అక్షేపణ

న్యూఢిల్లీ, జనవరి 3 (యుఎస్ఐ)

లోక్‌సభకు జరుగనున్న అర్ధాంతర ఎన్నికలలో అధికార కాంగ్రెస్‌తో పోటీ చేయడానికిఒక స్వతంత్రపార్టీతప్పతక్కిన మూడుపార్టీలు ప్రతిపక్ష కాంగ్రెసు, జనసంఘ్, సంయుక్త సోషలిస్టుపార్టీలలో నేడు ఐక్యసంఘటన ఏర్పడింది.

ఎన్నికల ఒప్పందంపై ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజపేయి, సంయుక్త సోషలిస్టు పార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడు శ్రీ రామ్ సేవక్ యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జిఫెర్నాండెజ్ సంతకాలు చేసారు.

దేశాన్ని నిరంకుశత్వం వైపు తీసుకు వెళ్ళుతున్న ప్రస్తుత ప్రభుత్వాన్ని ఓడించడానికి ఐక్య సంఘటనను ఏర్పాటు చేసినట్టు మూడు పార్టీల నాయకులు సంయుక్త ప్రకటనలో తెలియజేసారు.

ప్రతి నియోజక వర్గంలోను మూడు పార్టీలకు అంగీకార యోగ్యమైన అభ్యర్థిని నిలబెట్టాలని ఐక్య సంఘటన నాయకులు నిర్ణయించారు.

పై మూడు పార్టీలు ఇంకా లక్ష్య సాధనకు తమతో కలసివచ్చే ఇతర పార్టీల ప్రతినిధులతో ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేయాలనికూడా నిర్ణయం గైకొన్నారు.

సంయుక్త ప్రకటన వెలువడడానికి కొద్దిసేపు ముందు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. మసానీ చర్చలను బహిష్కరించి వెళ్లిపోవడం ఊహించని పరిణామం.

స్వతంత్రపార్టీ, జనసంఘ్ ఇతర పార్టీలతోకలిసి కనీస కార్యక్రమం ప్రాతిపదికపై ఐక్యసంఘటన ఏర్పాటు చేసుకోవడానికి మొదట్లో సిద్ధపడిన ప్రతిపక్ష కాంగ్రెసు ఇప్పుడు కేవలం ఎన్నికల సర్దుబాట్లు మాత్రమే చేసుకొంటామనడంపై శ్రీమసానీ తమ అభ్యంతరం తెలిపారు.

చేసే చర్చలలో పాల్గొన్న సంయుక్త సోషలిస్టుపార్టీ ఒత్తిడిపై ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారని శ్రీ మసానీ అన్నారు.

[illegible] ప్రస్తుత ప్రభుత్వాన్ని మార్చడానికి స్వతంత్ర, బి.కె.డి. పార్టీలు కూడా ఐక్య సంఘటనలో చేరగలవని శ్రీ నిజలింగప్ప, శ్రీ వాజపేయి, శ్రీ రాజ్‌నారాయణ్ తమ ఆశాభావాన్ని ప్రకటించారు.

ఐక్య సంఘటన నాయకులు శ్రీ చరణ్ సింగ్‌తో రేపు మాట్లాడగలరని శ్రీ రాజ్ నారాయణ్ చెప్పారు.

12 లోక్‌సభ స్థానాలకు రాష్ట్రంలో జనసంఘం పోటీ

న్యూఢిల్లీ, జనవరి 3 (యు ఎస్.ఐ)

ఆంధ్రప్రదేశ్‌లోని 41 పార్లమెంటరీ నియోజకవర్గాలలోను 12స్థానాలనుండి జనసంఘం పోటీచేయ నిశ్చయించింది.

ఈ విషయంలో అంతిమ నిర్ణయం ఈ నెల 11వ తేదీన పార్లమెంటరీ బోర్డు సమావేశంలో తీసుకుంటారు

11, 12 తేదీలలో జరిగే కార్యవర్గ సమావేశంలో ఎన్నికల ప్రణాళికనుకూడా రూపొందిస్తారు.

కాశ్మీర్ లీనీకరణను తిరుగ తోడరాదు

ఎన్నికలలో పోటీచేసే పార్టీలకు కాశ్మీర్ ముఖ్యమంత్రి సూచన

బొంబాయి, జనవరి 3 (పి.టి.ఐ)

లోక్‌సభకు జరిగే అర్ధాంతర ఎన్నికలలో పాల్గొనే అన్ని రాజకీయ పార్టీలు భారతదేశంలో కాశ్మీర్ లీనీకరణ చెరుపరాని సత్యమని అంగీకరించాలని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి జి. ఎం సాదిక్ కోరారు.

వారంరోజులపాటు బొంబాయి సందర్శనకు ఇక్కడికి వచ్చిన సాదిక్ ఈ ఎన్నికలలో ఏపార్టీ అయినా రాజ్యాంగానికిలోబడినంగా వ్యవహరించరాదనికోరారు. జనసామాన్యంఅభ్యున్నతికిపాటుపడటానికి జమ్మూ కాశ్మీర్‌లో ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛను ఇచ్చినదని సాదిక్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. భారతదేశంలో జమ్మూ కాశ్మీర్ ప్రవేశాన్ని వ్యతిరేకించే వర్గాలకు కూడా తమ రాష్ట్రంలో ప్రవర్తనం చేసుకొనడానికి ప్రజాస్వామిక స్వేచ్ఛ కలదని అన్నారు.

వచ్చే ఎన్నికలలో తమ రాష్ట్రంలో అన్ని పార్టీల వారికి పోటీ చేయడానికి స్వేచ్ఛ ఉన్నదని సాదిక్ తెలిపారు.

నగరంలో ఉష్ణాంశ

గరిష్ఠ ఉష్ణోగ్రత — 24
కనిష్ఠ ఉష్ణోగ్రత — 14

పితవాద కూటమి ప్రతిఘటనకు ఇందిరకు వామపక్షాల సహకారం

ఎస్. ఎమ్. బెనర్జీ అభ్యర్థన

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎస్.ఐ)

వచ్చే ఎన్నికలలో వామపక్షాలన్నీ తమ మధ్య విభేదాలను విస్మరించి ఐక్యతతో ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘ్, స్వతంత్రపార్టీల ఐక్యసంఘటనను ఓడించాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్.ఎమ్ బెనర్జీ నేడు విజ్ఞప్తి చేశారు.

మితవాద పార్టీల సంఘటనవల్ల కలిగే తీవ్ర పరిస్థితిని గమనించి దానిని ప్రతిఘటించే నిమిత్తం పార్టీ రాజకీయాలను ప్రక్కనుంచి వామపక్షాల సహకారాన్ని వినాస మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సంపాదించాలనిరూపా ఆయన కోరారు.

నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంలో
19-1-71 తేదీ వరకు మేము మా అభిమానులకు
అందమైన ప్లాస్టిక్ ట్రే
మరియు
బెంగుళూరు, ఆర్లి, ధర్మవరం కంచి,
చీరెల
ప్రతి కొనుగోలుపైన 10% తగ్గింపు నిస్తున్నాము.
ఈ పథకంలో మూడు 20 % వరకు
పూర్తి లాభాన్ని పొందండి
DAYAL'S TILAK ROAD HYDERABAD
ఆబిడ్ కార్నర్, ఫోన్: 45975
(KHAN & SONS)

చీరెల
ప్రదర్శన మరియు అమ్మకము
ప్రజల ప్రగాఢ కోరికపై మరికొన్ని రోజులు పొడిగించబడినది
ఆధునికమైన చీరెలు అందమైన, ఆకర్షణీయమైన
సరికొత్త సమూనాలు. రంగులలో ఇటీవలే వచ్చాయి.

* జనారస్ జార్జెట్‌గల నైలాన్ జార్జెట్ చీరె	రూ. 60/-
* బనారస్ నూలు చీరె	రూ. 35/- నుండి రూ. 65/-
* ఎంబ్రాయిడరీ కొంగు మరియు జార్జెట్ గల నైలాన్ జార్జెట్ చీరె	రూ. 38/- నుండి రూ. 55/-
* సేలం చేనత చీరె	రూ. 35/- నుండి రూ. 50/-
* ప్రింటెడ్ నైలాన్ జార్జెట్ చీరె	రూ. 30/- నుండి రూ. 42/-
* నైలాన్ జార్జెట్ ఎంబ్రాయిడరీ కట్ వర్క్ - కొంగు మరియు పువ్వులు గల చీరె	రూ. 40/-
* ట్వింకిల్ బ్రాస్సో చీరె	రూ. 35/-
* ఆరాధన చీరె	రూ. 35/-
* కోయంబత్తూర్ చేనత చీరె	రూ. 28/- నుండి రూ. 45/-
* ఎల్పార్ టైప్ చీరె	రూ. 28/-
* టాబిలిప్ చేసిన పుల్‌వాయిల్ చీరె	రూ. 28/-
* టెంబార్ జార్జెట్ ప్రింటెడ్ చీరె	రూ. 25/-
* బ్రాస్సో మరియు కోటా చీరె	రూ. 25/-
* టెరికో వాయిల్ చీరె	రూ. 22/-
* బోజు వాడకం చీరె	రూ. 14/-

గ్రామర్ స్కూల్ ఎదుట, ఆబిడ్‌రోడ్.
(నేషనల్ గ్రిండ్లేస్ బ్యాంకుపద్ద) హైదరాబాదు.
జె. సి. కొ. బొంబాయి-7.
ఆదివారములు కూడా తెరచి యుండును.

విద్యుచ్ఛక్తిబోర్డు సిబ్బంది వేతనాల హెచ్చింపు

హైదరాబాద్, జనవరి 3 (యు.ఎస్.ఐ)

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బందికి కరువుభత్యం జీవన వ్యయసూచి ఆధారంగా చెల్లిస్తారు. ఈ విధంగా వేతనాలు సవరిస్తు సిబ్బంది [illegible] విద్యుచ్ఛక్తి బోర్డు ప్రతినిధులు ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు

ఈ హెచ్చింపువల్ల విద్యుచ్ఛక్తి బోర్డు ఏటా కోటి ఎనిమిది లక్షలు అదనంగా ఖర్చవుతాయి.

విద్యుచ్ఛక్తి బోర్డు రూపొందించిన గ్రాట్యూటీ పథకాన్ని అమలు జరుపుటకు కూడా విద్యుచ్ఛక్తిబోర్డు అంగీకరించింది

మర్ఫీ రేడియోలు,
ట్రాన్సిస్టర్ల
మధుర సంగీతాన్ని మీ మిత్రులు, స్నేహితులతో కలసి ఆనందించండి.

murphy radio
Delights the home!
NO INITIAL PAYMENT

అనక్తితో నిరీక్షించిన 8 బ్యాండ్లు గల పోర్టబుల్ మర్ఫీ మస్తానా వచ్చేసింది.
నెలకు రూ. 36 — మాత్రమే
ఈ పథకంక్రింద మర్ఫీ రేడియోలు మరియు ట్రాన్సిస్టర్లలో అనేక ఇతర సమూనాలు
దగ్గర వారివద్ద కొనండి:
మేఫేర్ ఎంటర్ ప్రైసెస్
చిక్కడపల్లి, హైదరాబాదు-20 ఫోన్: 37380.
మరియు వాయిదా పద్ధతిన సైకిళ్ళు, మిషన్లు, ఫ్యానులు, కుకర్లు, రికార్డుప్లేయర్లు మరియు సోఫా కమ్ బెడ్స్ కూడా లభిస్తాయి.
(B.A.P.)

వివిధ పంటలకు పచ్చి తెగుళ్ళ నివారణ పద్ధతులు

పైరు కాయునపుడు, పైరు మొదళ్ళతోనవో కోయుటకు తగు జాగ్రత్త వహించ వలయును. అటుల చేయనిచో తెల్లకంకి వేయు పురుగులు మొదళ్ళలోనే నిద్రావస్థలో యుండి త్వరితముగా వృద్ధిపొంది, రెండవ పంటకు ఆశించితలనత్త కలుగ జేయును.

అలశ్యముగా నాటిన వరిపైరు, గింజ కట్టు దశలో యుండుటవలన రెల్లరాల్పు పురుగులు ఆశించి నష్టమును కలుగజేయు ప్రమాదము కలదు. కనుక తగు నస్య రక్షణ చర్యలు గైకొనవలసిన అవశ్యకత ఎంతయో యున్నది.

పైరు జొన్న, గోధుమ పంటలకు కాండము దొలుచు పురుగులు, పేనుబంక మరియు కుంకుమ తెగుళ్లు ఆశించును. కంది మరియు శనగపంటపై కాయ దొలుచు పురుగులు ఉధృతమగు కనబడి నష్టమును కలుగజేయ చుండును

వత్తి పంటపై ఎర్రనల్లి కనబడును ఆముదాల పంటపై కాయగింజలు దొలుచు పురుగులు కనబడును.

మామిడి తోటలు పూతవేయు తరుణములో యుండుటవలన తేనెమంచుపురుగు విస్తృతముగా ఆశించుటకు అవకాశము ఉన్నవి. కనుక పెద్దపెట్టున నీటికి నివారణ చర్యలను గైకొనవలయును. లేని ఎడల మామిడి తోటలనుండి పంట దిగుబడి బాగుగా తగ్గిపోవును.

తీతాకాలపు/ యింగ్లీషు / కూరగాయల పంటలపై పచ్చ పురుగులు లద్దెపురుగులు, కాయ దొలుచుపురుగులు ఆశించి ఆకులను తినివేయును.

ఈనెల సమాచార వత్రికలో పైరుపంటలకు వచ్చు పురుగులు, తెగుళ్ళు, వాటి వలన కలుగు నష్టములను విపులీకరించ దమేకాక, వాటిని నివారణకొరకు వ్యవసాయశాఖవారు యిచ్చు సలహాలనుకూడ పొందుపరచదగినవి.

వరి; తెల్ల కంకిపురుగు

కోస్తా జిల్లాలలో వరికోతలు నవంబరు మాసములో మొదలుపెట్టి, డిశంబరు మాసాంతమునకు రాష్ట్రములోని అన్ని ప్రాంతాలయందు కోతలు పూర్తియగును. గ్రత నంవత్సరము వునాన పైరుకాలంలో వరివండించుటవలన వరివంటకు ఆశించు పలురకములైన పురుగులకు అనువుగా నుండుటవలన అవి ఎక్కువగాఅభివృద్ధి పొందుచుండును. అదియును కాక వరి తరువాత వరి వేయుటచే ముఖ్యమైన తెల్లపెన్ను లేక తెల్లకంకి వేయు పురుగు అతి శీఘ్రగతిని వృద్ధి పొందుటకు అనువుగా నుండును. వరి కోసిన తరువాత వరిదుబ్బులు ఈ తెల్లకంకి పురుగులకు మంచి ఆశ్రయమును కలిగించును.

కనుక వరికోయునపుడు దుబ్బులు తూమికి అంటిపెట్టి కోయుటవలన ఈ తెల్ల కంకి పురుగు నశించి, దాని ఉధృతము ఒక పంట కాలము నుండి మరియొకపంట కాలమునకు అంత ఎక్కువగా కనబడదు. యిటుల చేయుటవలన దాన్యా పంటకు నష్టము తక్కువగా నుండును. సాధ్యమైనంతవరకు వరి కోతలు ముగిసిన పొలములో వరి దుబ్బులను ఎండు గడ్డి వేసి మంటలు పెట్టుట మంచిది. దీని వలన కూడా దుబ్బులలోనున్న తెల్ల కంకి పురుగులు నశించును.

తెల్ల రాల్పు పురుగు
నిర్ఫిస్ అల్బిస్టిగా

తెల్లరాల్పు పురుగు వరి పంట చేతికి వచ్చు తరుణములో ఆశించును. యిదిబూడిద వర్ణము కలిగి,5-5మిల్లీమీటర్లపొడవు గలిగిన లద్దెపురుగు లద్దెపురుగువెన్నుభాగమున తేరి, వెన్ను భాగమును నాకివేయుటవలన వెన్నులు విరిగి పడిపోవుటయో లేక గింజలు రాలుటవలన పంటకు ఎక్కువ నష్టమును కలుగజేయును. యీ పురుగు త్రాత్రులందు పంటపై ఎక్కువగా కనబడి, పగటి వేళలందు దుబ్బులలో కాని మట్టి పెడ్డలలో కాని దాగియుండును.

బి.హెచ్.సి 10 శాతము పొడిమందును ఎకరాకు 10కిలోగ్రాముల చొప్పున సాయంత్రపు వేళలందు జల్లినచో ఈ పురుగును బాగుగా అరికట్టవచ్చును.

జొన్న

నల్లతేగడి భూములందు వేసిన పైరు జొన్న దాదాపు ఒక నెల రెండు నెలల వయసు కలిగియుండును. ఈ తరుణంలో కాండము దొలుచు పురుగు మొవ్వు చంపు పురుగు/మరియు పేను ఆశించును.

మొవ్వు చంపు పురుగు
కైలో జొన్నెలస్

జొన్న కాండము దొలుచు పురుగు మొవ్వు చచ్చుట/తెల్లటి రంగుగలిగి 5-8 మిల్లీ మీటర్లు పొడవు గలిగియుండును. యిది కాండములోనికి బెజ్జముచేసి, కాండములోని గుజ్జును తినివేయుటచే లేత మొక్కల మొవ్వులు చనిపోవును. యిది బాగుగా పెరిగిన జొన్న పైరుపై కూడ ఆశించి, మొక్కలు వీలగాను, వీవగా పెరుగకుండా జేయుటయేకాక, జొన్న కంకెలోని గింజలు వీలగా ఏర్పడును. యిది మొక్కల కణువుల వద్దను, ఆకుల నుడులను దొలిచి నష్టము కలుగజేయును.

ఈ పురుగును అరికట్టుటకు ఎండ్రిన్ 20 శాతము యి.సి. ఎకరాకు 450 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారి చేయవలయును లేదా డి. డి. టి. 50 శాతము మందును, ఎకరాకు రెండు కిలోగ్రాముల చొప్పున పిచికారి చేయవలయును. సంకరజాతి జొన్నకు ఆకుల మొవ్వులలో ఎండ్రిన్ 2 శాతము గుళికలను ఎకరాకు 5-8 కిలోగ్రాముల చొప్పున వేసినచో కూడ ఈ పురుగును అరికట్టవచ్చును.

పేను రోగలో సైఫమ్ మెయిడిస్

పేను ఆకుల అడుగు భాగముల మీద గుంపులు గుంపులుగాయుండి, ఆకులనుండి రసమును పీల్చివేయును. ఇట్లు రసమును పీల్చివేయుటవలన ఆకులు వడలి, జారిపోవును. ఈ పురుగులు "తేనెబంక"వంటి తియ్యటి జిగురు పదార్థమును విసర్జించుటవలన, దానిని తినుటకు మెక్కలపై గండుచీమలు ఎగబ్రాకుచుండును. ముఖ్యముగా పేను లేత ఆకుల మీద ఆశించును. ఇవి అతి శీఘ్రముగా వృద్ధిపొందును. కనుక ఈ పేనును, చూచిన వెంటనే అరికట్టవలయును.

వీటిని అరికట్టుటకు నోస్టమిక్ మందులయిన ఫాస్ఫోమిడాను 100 యి.సి. ఎకరాకు 100 మిల్లీలీటర్ల చొప్పున కాని, లేక మిథైలిన్-ఓ-డెమటాన్ 25 శాతము యి.సి మందును ఎకరాకు 800 మిల్లీ లీటర్ల చొప్పున కాని పిచికారి చేయవలయును. మాలాథియాను 55 శాతము లేక డయిజినాన్ 20 శాతము యి.సి ఎకరాకు 600 మిల్లీ లీటర్ల చొప్పున కాని పిచికారి చేసినచో అరికట్టవచ్చును.

గోధుమ

అధిక దిగుబడి నిచ్చు కురకత గోధుమ వంగడములు వచ్చుటచే మన రాష్ట్రములో గోధుమ పంట విస్తీర్ణము-క్రమేపీ పెరుగుతున్నది. గోధుమ పంటకు కూడా పురుగులు తెగుళ్లబాధయుండుటచే సకాలములో నస్యరక్షణ చర్యలు ఎంతయో అవసరము ఈ పంటపై-కాండము దొలుచు పురుగును పేను, చెదలు మరియు కుంకుమ తెగుళ్ళను-అతి ముఖ్యముగా డిశంబరు మాసం నందు ఆశించును.

మొవ్వ చచ్చుట (పింక్ బోరర్)
(సెసేమియా యిన్ఫెరమ్స్)

పొలంపురుగు తెల్లదనము కలిగిన పొచ్చు లేని గొంగళి పురుగు గోధుమ కాండమును, మొవ్వును దొలుచుటచే తలనత్త ఏర్పడును. దీని శరీరముపై ముదురు నల్లటి మచ్చలు యుండును. ఇవి కాండమును మొవ్వును దొలుచు నందుటచే మొక్కలు వీవగా పెరుగక పంట దిగజారిపోవును. తరువరి గింజలు మంచివి ఏర్పడవు.

దీనిని అరికట్టుటకు ఎండ్రిన్ 20 శాతము యి.సి. ఎకరాకు 450 మిల్లీ లీటర్ల మందును కాని, ఎండో సల్ఫాను 35 శాతము యి.సి. ఎకరాకు 500 మిల్లీ లీటర్ల చొప్పున కాని పిచికారి చేయవలయును. 15-20 రోజుల తరువాత మరల మరియొక సారి పిచికారి చేయవలయును.

పేను (ట్యాక్సా పైరాగ్రామినిస్)

ఇవి ఆకుపచ్చని, మెత్తటి, సూక్ష్మమైన పురుగులు. ఆకుల అడుగు భాగములందు గుంపులుగా కనబడి, ఆకులనుండి రసమును పీల్చివేయును. పేను ఆశించిన పంట రోగము తగిలినట్లుగా కనబడును.

ఈ పేనును అరికట్టుటకు, నిస్సమిక్ మందులయిన యస్పాస్ఫామిడాన్ 100 యిని ఎకరాకు 100 మిల్లీ లీటర్ల చొప్పున కాని మిథైల్ ఓ డెమటాన్25శాతము యిని ఎకరాకు 800 మిల్లీ లీటర్ల చొప్పున కాని పిచికారి చేయవలయును. పేను ఆశించిన వెంటనే పిచికారి చేయవలయును.

చెదలు (మైక్రోటెర్మస్ ఒబెసి)

చల్మా నేలలందు వండించు గోధుమ పంటకు, చెదలు ఎక్కువగా ఆశించి నష్టమును కలుగజేయును. చెదలు గోధుమ వేరులను తినివేయుటచే, మొక్కలు వడలి చనిపోవును. నకాలములో చెదలను అరికట్టుటకు తగిన నస్యరక్షణ చర్యలు తీసుకొనవలయును.

బి.హెచ్.సి 10 శాతము పొడిమందు లేక ఆల్డ్రిన్ 5 శాతము లేక క్లోరిడేన్ 2.5 శాతము మందును ఎకరాకు 20-25 కిలో గ్రాముల చొప్పున భూమిలో వేయవలయును. పైమందులు వేసిన తరువాత పైపాటువేసి, మందులు భూమి లోపలికి పోవునట్లు చూడవలయును.

కుంకుమ తెగులు (స్టెమ్‌రసు)
(పక్సీనియా గ్రామునిస్ టైటిస్)

నల్లటి లేక గోధుమ వర్ణము కలిగిన పొడవైన కుదురువంటి మచ్చలు గోధుమ కాండము పైనను, ఆకుల తొడుగులపైన ఆకులమీద కనబడును. గోధుమకాండమునకు ఎక్కువ నష్టమును కలుగజేయును.

ఈ పుండువంటి మచ్చలు ఒకదానిలో ఇరియొకటికలిసి, పగిలి గోధుమ వర్ణము కలిగిన సూక్ష్మ కణములను వెదజల్లును. అటుల పగిలిన పుండువంటి మచ్చల బిపరలు ఎత్తైన ప్రదేశముగా కలిగియుండును మొక్కలు వడిలి తెగులు సోకినట్లుగా యుండి వెన్నులు వేమవు. ఈ కుంకుమ తెగులు ఎక్కువగా ఆశించిన మొక్కలు విరిగి పడిపోవును లేదా ఆకులన్నియు ఎండి రాలిపోవును.

ఈ కుంకుమ తెగులును అరికట్టుటకు గంధకపు పొడిని ఎకరాకు 10-15 కిలో గ్రాముల చొప్పున చల్లవలయును. లేదా జైరామ్ జినాబ్, కాప్టాను మందులను ఎకరాకు 600 గ్రాముల చొప్పున పిచికారి చేసినచో ఈ కుంకుమ తెగులు బాగుగా అరికట్టవచ్చును.

(కందికాయ దొలుచు పురుగులు)
(హీలియోన్ ఆర్మిజెరా)
(ఎక్సెలాస్టిస్ అటమోజా)

కందిచేలు పూతకాయల మీద ఉండును కాయలను, కాయదొలుచు పచ్చ పురుగులు ఆశించును. ఇవి కాయలను దొలిచి, లోపలి గింజలను తినివేయును. పంట దిగుబడి తగ్గిపోవును.

డి డి టి 50 శాతము మందును ఎకరాకు 2 కిలోగ్రాముల చొప్పున పిచికారి చేసినచో, ఈ పచ్చ పురుగులను బాగుగా అరికట్టవచ్చును.

(శనగ పచ్చ పురుగు)
(హీలియోథిస్ ఆర్మిజెరా)

శనగ పంటకు వచ్చ లద్దె పురుగులు ఆశించును. ఇవి లేత ఆకులను, లేత కాయలను తినివేసి శనగ మొక్కలను మోడులుగా చేయును.

డి డి టి 50 శాతము మందులు ఎకరాకు 2 కిలోగ్రాముల చొప్పున గాని ఎండ్రిన్ 20 శాతము యిని ఎకరాకు450 మిల్లీలీటర్ల చొప్పునగాని పిచికారి చేసినచో యీ పురుగులను అరికట్టవచ్చును.

(వ్రత్తి)

వ్రత్తి కాయలు పగిలిన వాటిని పగలని వాటిని ఎర్రనల్లి, బూడిదనల్లి అను రెండు రకముల పురుగులు ఆశించుటవలన,కాయలోని దూది వర్ణము తిరిగి, దూది నాణ్యతను తగ్గించును.

(ఎర్రనల్లి దిస్‌టెర్డన్ సింగ్యులేటస్)

యిది రెండు సెంటిమీటర్లు పొడవు గలిగిన ఎర్రటినల్లి. దీని రెక్కలు పసుపు వర్ణముతో కూడిన ఎరుపు రంగు గలిగి యుండును. యిది గుంపులుగా గుంపులుగా ఉండి పక్వమునకు రాని వ్రత్తి కాయం నుండి రసమును పీల్చుటచే లోపల దూది ఎరుపు వర్ణము తిరిగిపోవును.

దీనిని అరికట్టుటకు కార్బరిల్ 10 శాతము పొడి మందును ఎకరాకు 10 కిలోగ్రాముల చొప్పున చల్లవలయును.

(బూడిదనల్లి దస్కి కాటన్ బగ్)
(ఆక్సికారొనస్ లాక్టస్)

ఇవి బూడిద రంగు గలిగి, 2-3మిల్లీ మీటర్లు పొడవు గలిగిన పచ్చనల్లి జాతికి చెందినవి, ఇవి ఎక్కువ సంఖ్యలో వ్రత్తి మొక్కపై కనబడి, కాయలకు చెడ్డము చేసి రసమును పీల్చును. కాయలోని దూది రంగు తిరుగును.

వీటిని అరికట్టుటకు పైచూపిన విధముగా కార్బరిల్ 10 శాతము పొడి మందును ఎకరాకు 10 కిలోగ్రాముల చొప్పున చల్లవలయును.

ఆముదాలు(కొమ్మ, కాయ)
(గింజ దొలుచు పురుగులు)
(డైఖోక్రానిస్ పంక్టిఫెరాలిస్)

ఆముదాలు గెలలువేసిన తరువాత కాయలు దొలుచు పురుగులు ఆశించును. ఈ గొంగళి పురుగులు లేత లేక ఎరుపు గోధుమ వర్ణము కలిగి శరీరముపై ముళ్ళ వంటి బొడిపెలు కలిగియుండును. ఇవి దాదాపు 2 1/2 సెంటిమీటర్లు పొడవు గలిగి శరీరము యిరువక్కల లేత చారలుండును. ఈపురుగులు, ఆముదపు మొక్కలు చిన్నవిగా నున్నప్పుడు,కాండమును, కొమ్మలను దొలిచి వాటిలో జీవించును. తరువరి గెలలువేసినపిమ్మట యివి కాయలను దొలిచి గింజలను తినును.

దూరమునుండి, మొక్కలకు ఈ పురుగు ఆశించినదీ లేదీ చెప్పవచ్చును. గెలలోని కాయలందలి గింజలను దగ్గరిగా చేర్చి తుట్లు కట్టునట్టు చేయును. పురుగులుండుము, యితర పదార్థము గెలల నిండా కనబడును.

ఈ పురుగులను అరికట్టనిచో ఆముదాలపంట తగ్గిపోవును. దీనిని అరికట్టుటకు ఎండ్రిన్ 20 శాతము మందు ఎకరాకు 400 నుండి 550 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారి చేయవలయును.

మామిడితోటలు తేనెమంచు పురుగు
(ఇడియోసెరాస్ నివియోసార్సస్)
(అట్కిన్‌సోని)

డిశంబర్, జనవరి మాసములలో మామిడి పూతకువచ్చును. పూతకాలమందు వచ్చ దోసులు విపరీతముగా మామిడి చెట్లను ఆశించును. వీటినే తేనెమంచు పురుగులందురు. వీటిని అరికట్టనిచో మామిడికాయల దిగుబడి బాగా తగ్గిపోవును. ఒక్కొక్కసారి అసలు కాయలు కాయవు.

ఈ తేనెమంచు పురుగు గోధుమ వర్ణములో కూడిన ఆకుపచ్చని దోసులు. ఇవి దాదాపు 4 మిల్లీమీటర్ల పొడవుగలిగి పెడ్డి ఆకారములో నుండును రెక్కలపైన తెల్లటి గుర్తులుండును. పెద్దవి, చిన్నవి. లేత ఆకులనుండియు, పూత నుండియు రసము పీల్చును. ఆటుల రసమును పీల్చుటచేపూ తయంతయు వడిలి రాలి పోవును యివి తేనెవంటి తియ్యటి పదార్థమును విసర్జించును. ఈ తేనె మంచు పదార్థముపై మసి తెగులు పోషకుడు. తేనె మంచు పురుగులు ధ్వని వినిపించును. ఎక్కువగా పిచికారి చేయవలయును.

బెంగాల్ విధానసభకు ఎన్నికలు ఆపడంపై ఫార్వర్డ్‌బ్లాక్ విమర్శ

కలకత్తా, జనవరి 8 (పి.టి.ఐ)

పశ్చిమ బెంగాల్‌లో లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగిన రోజునే విధాన సభకు కూడా ఎన్నికలు జరపటాన్ని గూర్చి ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ బెంగాల్ రాష్ట్ర శాఖ అత్యవసర సమావేశంలో కోరింది.

ఇటీవల లోక్‌సభను రద్దుచేసి అర్థాంతర ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం పశ్చిమబెంగాల్‌లో విధాన సభ ఎన్నికలు జరపటాన్ని గూర్చి మాత్రం నిర్ణయించకుండటాన్ని నిరసిస్తూ ఈ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

బెంగాల్‌లో అధికారకాంగ్రెస్ విజయం సాధించే అవకాశం లేకపోవటంచేత అధికార కాంగ్రెస్ అధిపత్యంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ద్వారా ప్రభుత్వాన్ని లబింపజేసుకొనే న్యాయమైన హక్కును లేకుండా చేయాలని కుట్ర పన్నుతున్నారని, వేరొక మార్గం గుండా రాష్ట్రంలో తమ పరిపాలను కొనసాగించాలని యోచిస్తున్నారనీ ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

బెంగాల్‌లో శాంతి భద్రతలు లేవనీ మిషపై విధానసభ ఎన్నికలు వాయిదా వేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుదనీ, ఇది తమ స్వార్థప్రయోజనాలకై చేస్తున్న నిర్ణయమనీ బెంగాల్‌లో లోక్‌సభకు ఎన్నికలు జరిగే వీలైనప్పుడు విధానసభ ఎన్నికలు జరపటానికి వీలులేదనటానికి వేరే కారణమేదీలేదనీతీర్మానంలోఆరోపించారు.

ఓటర్ల సమోదుకు అఖరు తేది తరువాత 81వరకు పొడిగించాలని కూడా ఈ సమావేశంలో కోరారు.

ఈ వారంలో బీహార్ మంత్రి వర్గం విస్తరణ

పాట్నా, జనవరి 8 (యు. ఎన్.ఐ)

బీహార్‌లోని సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గాన్ని ఈ వారంలో విస్తరించనున్నట్టు ముఖ్యమంత్రి కర్పూరీఠాకుర్ నేడు పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు. మంత్రి వర్గ విస్తరణ తర్వాత మంత్రులు నిర్వహించే శాఖల కేటాయింపు జరుగుతుంది.

మంత్రివర్గ విస్తరణ గురించి సంయుక్త విధాయక్‌దళ్‌లోని పార్టీలతో సంప్రతింపులు కొనసాగుతున్నాయని ఇంకా తుది నిర్ణయం ఏమీ తీసుకొనలేదని, బీహార్ విధాన సభ లోక్‌సభ ఎన్నికల అనంతరం సమావేశపరచాలా లేక ముందా? అనే విషయం కూడా నిర్ణయించ వలసి ఉన్నదని కర్పూరీఠాకుర్ తెలియ చేశారు.

24న అఖిలభారత దివ్యజ్ఞాన సమాజం సమావేశాలు ప్రారంభం

హైదరాబాద్, జనవరి 8 (ఎ.ఎన్.ఎన్)

22వఅఖిలభారత దివ్యజ్ఞాన సమాజం, 14వ ఆంధ్ర వదేశ్ దివ్యజ్ఞాన సమాజం సమావేశాలు ఈనెల 24నుండి 26వరకు ఇక్కడ జరుగుతాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ముఖ్య పోషకుడు, విధానసభ సభ్యురాలు శ్రీమతి రాజి కుమారిదేవి పోషకురాలు, శ్రీ టి వేణుగోపాల్‌రెడ్డి కార్యదర్శి, శ్రీ వి. వెంకటేశ్వర్లు కోశాధికారిగా ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసారు.

అర్ధాంతర ఎన్నికలలో రాష్ట్రంలో ఓటర్లసంఖ్య 20 లక్షలు పెరుగుదల

ఎన్నికల వ్యయం 50 లక్షలు మించే సూచన

హైదరాబాద్, జనవరి 8(యు.ఎన్.ఐ)

లోక్‌సభకు జరిగే ఎన్నికలలో రాష్ట్రం నుండి నార్లమ్ సాధారణ ఎన్నికలకున్న ఓటర్లకంటే 20 లక్షల మంది అధికంగా ఓటు చేస్తారు.

1967 లో ఉన్న 2 కోట్ల 5 లక్షల ఓటర్లకు బదులు ఇప్పుడున్న 2 కోట్ల 25 లక్షల ఓటర్లసంఖ్య ఈ నెల 15 వ తేదీ వరకూ ఓటర్ల పేర్లు నమోదుచేసుకొనేందుకు అవకాశమిస్తూ ఎలెక్షన్ కమిషనర్ ఉత్తర్వు చేయటంవల్ల మరికొంత పెరిగే వీలుకూడా ఉన్నదని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

ఎన్నికలు రెండు రోజులపాటు జరిగే పక్షంలో ఎన్నికల నిర్వహణ కఠిన సమస్య కానేరదని రాష్ట్ర అధికారులు అనుకుంటున్నారు. రేపు ఢిల్లీలో జరిగే వివిధ రాష్ట్రాల ఎన్నికల అధికారుల సమావేశంలో ఈ విషయాన్ని గూర్చి చర్చిస్తారు.

గత సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలో ఏర్పాటుచేసిన 24 వేల పోలింగ్ స్టేషన్లకు బదులుగా ఈ సారి 5 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయటం జరుగుతుందని తాత్కాలిక అంచనాలబట్టి తెలుస్తున్నది.

ఇదివరలో ప్రతి తొమ్మిది వందల మందికీ ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లకు బదులు ఈ సారి ప్రతి 8 వందల మందికీ ఒక పోలింగ్ స్టేషన్ చొప్పున ఏర్పాటు చేయటం జరుగుతుందనీ, ఇదివరలో ప్రతి మూడు మైళ్ళదూరానికీ ఒకటి చొప్పున ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్లకు బదులుగా ప్రతి రెండుమైళ్ళ దూరానికీ ఒక పోలింగ్ స్టేషను ఏర్పాటు చేస్తారనీ అధికారులు తెలియజేశారు.

ఈ ఎన్నికలు కేవలం లోక్‌సభకు మాత్రమే పరిమితమై ఉండటంవల్ల ఇదివరలో ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ నిర్వహించటానికి రిగురు అధికారులను నియమించటానికి బదులు ఈసారి ఒక్కొక్క స్టేషన్‌లోనూ నలుగురిని మాత్రమే నియమించ వీలవుతుందనీ,అధికారులు తెలియజేశారు.

కొండాలాంపు వ్యవధిలో ఎన్నికలను ఏర్పాటు చేయటంవల్ల ఎన్నికలనిర్వహణ వ్యయం యిదివరలో కంటె హెచ్చుగా ఉంటుందనీ, రాష్ట్రంలోని ఎన్నికల నిర్వహణకు అధమపక్షం 50 లక్షలు ఖర్చు కావచ్చనీ తాత్కాలిక అంచనాలవల్ల తెలుస్తోంది.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించటానికై రాష్ట్రంలోని ఎన్నికల కేంద్ర కార్యాలయాన్ని పటిష్టగా ఉండేట్లు రూపొందిస్తున్నారు.

నగరంలో లోక్‌సభ స్థానాలకు పోటీకి జనసంఘ్ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 8

వచ్చే ఎన్నికలలో నగరంలోని రెండు లోక్‌సభ స్థానాలకు పోటీ చేయాలని జనసంఘ్ నగరశాఖ సమావేశం నేడు నిర్ణయించింది.

ప్రముఖ జాతీయ సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ జాతీయ ప్రజాస్వామిక పార్టీలకు ఎన్నికలలో తోడ్పడటం ద్వారా ప్రజలు తమ విధి నిర్వహణలో కృతకృత్యులు కావాలని కూడా విజ్ఞప్తి చేస్తూ ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

ఈ తీర్మానాన్ని 7వ తేదిన విజయవాడలో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశంలో ప్రతిపాదించాలనికూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

పదార్థాల ఉత్పత్తి, జనాభాల మధ్య సమాన నిష్పత్తి సాధించవలసిన ఆవశ్యకత

"జనాభా పెరుగుదల విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ తగదు. ప్రపంచ దేశాల ప్రభుత్వాలన్నీ ఈ విషయంలో వాస్తవిక దృక్పథంలో వ్యవహరించాలి. లేకపోతే విపత్తు తప్పదు".

అమెరికన్ వ్యవసాయ శాస్త్రవేత్త నార్మన్ ఇ. బార్లాగ్ డిసెంబరు 10వ తేదీన ఓస్లోలో విలేఖరుల గోష్ఠిలో ఈ హెచ్చరికచేశారు. డాక్టర్ బార్లాగ్‌నోబెల్ శాంతి బహుమతిని స్వీకరించటానికి ఓస్లో వెళ్ళారు. వర్ధమాన దేశాలలో ఆహారోత్పత్తులను అద్భుతంగా పెరగటానికి దోహదమిచ్చిన అధిక రాలుబడి నిచ్చే మెక్సికన్ పొట్టి గోధుమ వంగడాలను తయారు చేసినందుకు డాక్టర్ బార్లాగ్‌కు నొబెల్ బహుమతి లభించింది. ఆహారోత్పత్తులను అభివృద్ధి పరచుకోవటంలో పాటు జనాభా నియంత్రణకూడాఅవసరమని జరుపుకోవాలని డాక్టర్ బార్లాగ్ అభిప్రాయం.

"ప్రతి సంవత్సరం మన ఆహారోత్పత్తులను మించి జనాభా పెరుగుతున్నట్లియితే మనం ఈ కృషిలో అవజయాన్ని ఎదుర్కొనక తప్పదు. జనాభా పెరుగుదలను అరికట్టనట్లయితే, ఆహారోత్పత్తులలో ఎంత గొప్ప అభివృద్ధి సాధించినప్పటికీ, అది తాత్కాలిక విజయమే కాగలదు. కనుక ప్రతి దేశమూ, ప్రతి వ్యక్తీ జనాభా పెరుగుదల సమస్యను సొంత సమస్యగా గుర్తించాలి. ఇదొక భయంకర సమస్య" అన్నారు డాక్టర్ బార్లాగ్.

మరొక నోబెల్ బహుమాన గ్రహీత సమితి అంతర్జాతీయ కార్మికసంస్థ (ఐ.ఎల్. ఓ.) మాజీ అధిపతి డెవిడ్ మోర్స్, నేడు సంపన్న, వర్తమాన దేశాలను ఎదుర్కొంటున్న జనాభా సమస్యల పరిష్కార మార్గాల అన్వేషణకు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన ప్రపంచ జనాభా సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ విషయంలో ఉన్నతాధికార పరిశీలనా బృందానికి నాయకత్వం వహించిన శ్రీ మోర్స్ ఇటీవల ఒక విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఇలాంటి సంస్థను సాధ్యమైనంత త్వరలో స్థాపించాలన్నారు.

మోర్స్ పరిశీలనా బృందం ఇండియా, పాకిస్తాన్, ఇరాన్‌తోసహా పలుదేశాలుసందర్శించింది. ఈ బృందం ప్రభుత్వాధికారులతోనూ, ప్రత్యేక సంస్థలతోనూ జరిపిన చర్చలలో జనాభా నియంత్రణ విధానాలను మొత్తం అభివృద్ధి వ్యూహంలో ఒక భాగంగా రూపొందించుకోవాలని వక్కాణించటం జరిగింది. తాము చర్చలు జరిపిన ప్రభుత్వాలన్నీ ఈసూచనకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయని శ్రీమోర్స్ చెప్పారు.

సంపన్న దేశాలలోన్యూ వర్తమాన దేశాలలోనూ ఆర్థికాభివృద్ధి, జనాభా పెరుగుదల మధ్య సంబంధాలను గురించి పోర్డు ధర్మసంస్థ రెండు పరిశీలనలు జరిపించనున్నది.

యెల్ ఆర్థికాభివృద్ధి విషయాల కేంద్రం పోర్డు ఫౌండేషన్ గ్రాంటు ఒక పరిశోధన జరుపుతుంది. ఈకార్యక్రమం పరంగా, వర్తమాన దేశాలలో కూలిపనిచేసే స్త్రీలలో జననాల ప్రభావాన్నీ, గ్రామాలనుంచి బస్తీలకు తరలిపోయేవారి పెరుగుదల ప్రభావాన్ని గురించి పరిశీలన జరుగుతుంది.

నేషనల్ బ్యూరోఆఫ్ఎకనామిక్‌రిసెర్చికి ఇచ్చిన మరొక గ్రాంటుని జనాభా వృద్ధి వల్ల కలిగే ఆర్థిక పరిణామాలను గురించిన పరిశోధనలు, సదస్యులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించటానికి వినియోగిస్తారు.

అమెరికా కాకా జనాభా లెఖలను గురించి క్రిస్టియన్ సైన్సు మానిటర్ పత్రిక ప్రాసిన సంపాదకీయంలో, జనాభా నియంత్రణ విషయంలో అమెరికన్లు ఆరోగ్యకరమైన విధానాలను రూపొందించుకోవలసిన సమయం ఆసన్నమైందని హెచ్చరించింది. మానిటర్ సంపాదకీయంలో ఇంకా ఇట్లా ఉన్నది.

"అమెరికాలో గరిష్ట జనసంఖ్య ఎంత ఉండే లాభదాయకంగా ఉంటుందో నిర్ణయించుకోవాలి. అందుకు అవసరమైన హేతుబద్ధమైన, ప్రజాస్వామిక విధానాలను రూపొందించుకోవాలి. జనాభా ఒత్తిడి కేంద్రీకృతం కావటాన్ని నివారించుకోవాలి. ఇప్పటికే ఉన్న నైతిక, సాంఘిక, భౌతిక సమస్యలను పరిష్కరించుకోవాలి. జీవితపు విలువలను, ప్రమాణాలను ఎలా పెంచుకోవాలో నిర్ణయించుకోవాలి.

జనాభా ఆధారాలు మధ్య ఉండదగు నిష్పత్తి విషయంలో అమెరికా పలు ఇతర దేశాల కంటె ఆదృష్టవంతురాలైనప్పటికీ, భవిష్యత్తులో ఈ సమస్య పట్ల తమ కర్తవ్యాన్ని గురించి గట్టిగా ఆలోచించుకొనటం ప్రతి అమెరికన్ పౌరుని విద్యుక్త ధర్మం, అని మానిటర్ వ్రాసింది.

బలవర్ధక ఆహారధాన్యపు వంగడాలను తయారు చేయటంలో ప్రధాన భూమిక నిర్వహించిన డాక్టర్ నార్మన్ ఇ. బార్లాగ్ ఈ ధాన్యాలను ఎక్కువగా పండించటం ద్వారానూ, తగినంతగా వీటిని ప్రపంచ మంతటా పంపిణీ చేయటం ద్వారానూ ప్రపంచంలో క్షుద్బాధను నివారించాలని వక్కాణించారు.

1970 నోబెల్ శాంతి బహుమాన గ్రహీత అయిన డాక్టర్ బార్లాగ్, మానవ జాతి వినాశనానికి దోహదకారి కాగల జీవావరణ సమస్యల పరిష్కారం విషయంలో అధిక శ్రద్ధ తీసుకోవాలని హెచ్చరించారు.

ఆహార, వరిశోధన, అభివృద్ధి విషయాలలో చరిత్రాత్మకమైన కృషి జరిపినందుకు ఈ అత్యున్నత బహుమతిని స్వీకరించిన తరువాత డిసెంబరు 16వ తేదీన ఓలిసారిగా విలేకరుల గోష్ఠిలో మాట్లాడారు.

మెక్సికోలోని అంతర్జాతీయ మొక్కజొన్న, గోధుమ అభివృద్ధి కేంద్ర డైరెక్టరుగా డాక్టర్ బార్లాగ్, పలు దేశాల శాస్త్రజ్ఞులతో కలిసి అధిక రాలుబడినిచ్చే పొట్టి గోధుమ వంగడాలను తయారు చేయటంలోనూ, ఆసియా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఆహార కొరత ప్రాంతాలలో ఈ విత్తనాలతో సమృద్ధిగా పంటలు పండించే పద్ధతులను ప్రవేశపెట్టటంలో ప్రధాన భూమిక నిర్వహించారు.

ఈ కొత్త వంగడాలను సద్వినియోగ చేసుకోటానికి, ఇందువల్ల లభించే అదనపు ఆహారాన్ని పంపిణీ చేయటానికి కార్యవిధానాలను రూపొందించవలసిందిగా డాక్టర్ బార్లాగ్ వర్ధమాన దేశాలకు కోరారు.

పెరుగుతున్న ప్రపంచ జనాభా ఆహార అవసరాలను తీర్చటానికి గొప్ప అభివృద్ధి జరిగినప్పటికీ, "కేవలం తగినంత ఆహారాన్ని పండించిన

గ్లాస్గోలో ఫుట్‌బాల్ ప్రేక్షకుల తొక్కిడి: 66 మంది దుర్మరణం

గ్లాస్గో, జనవరి 3 (రాయిటర్)

ఇక్కడ ఫుట్‌బాల్ ఆటను తిలకించడానికి పట్టిన జనం తొక్కిడిలో అడ్డ గోడ కూలి పోయినందువల్ల 66 మంది మరణించినట్లు అధికారికంగా ప్రకటించారు.

స్కాట్లాండులో ప్రఖ్యాతిపహించిన రేంజర్సుజట్టు, సెల్టిక్‌జట్ల మధ్య నూతన సంవత్సరారంభ వేడుకగా ప్రతి సంవత్సరం గ్లాస్గోలోని ఇబ్రాక్స్ స్టేడియమ్‌లో ఫుట్‌బాల్ పోటీ జరగడం అలవాటు. ఈ ఆటను తిలకించడానికి పెద్ద ఎత్తున జన సందోహం చేరుతుంది.

వీధిలోకి దారితీసే మెట్లమీద జనం తొక్కినలాటను అదుపుచెయ్యడానికి నిర్మించిన కటకటాలలోని ఒక గోడ కూలిపోయినట్లు, దానితో ప్రేక్షకులు ఒకరి మీద ఒకరు కుప్పలుగా కూలిపోయినట్లు ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు.

దాదాపు 90మంది గాయపడినట్లువారిలో చాలామంది పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు మొదట వర్తమానం అందినది.

శవాలు, క్షతగాత్రులు గోల్ స్థంభం వద్ద కుప్పలుగా పడిఉండగా అంబులెన్స్ శకటాలు ఆట మైదానంలోకి దారిచేసుకుంటూ వెళ్ళాయి.

శవాలరానులమధ్య బ్రతికి ఉన్నవారి కోసంగాలించినపోలీసుసార్జెంటు ఆఅనుభవాన్ని చెబుతూ కంట తడిపెట్టుకున్నారు.

దాదాపు 80వేలమంది ప్రేక్షకులు ఈ సంవత్సరం ఆటతిలకించడానికి ఇబ్రాక్స్ స్టేడియమ్‌లో గుమికూడారు. ప్రేక్షకులలో స్కాట్లాండ్, ఐర్లాండు, ఇంగ్లాండు దేశాల నుంతేకాక విదేశాలనుండికూడా వచ్చిన వారు ఉన్నారు. నేడు ఉదయానికి చనిపోయినవారిలో 36నుండినిమాత్రం పోలీసులు గుర్తించగలిగారు.

పశ్చిమాసియా ప్రతిష్టంభన పరిష్కారానికి ఇజ్రాయిల్ అవరోధాలపైరష్యావిమర్శ

మాస్కో, జనవరి 3

మధ్యప్రాచ్య సంక్షోభానికి రాజకీయ పరిష్కారం గురించిన సమస్యలపై గున్నార్ జారింగ్‌తో సంభాషణలు జరపడానికి ఇజ్రాయిలు నిరాకరించడం ఒక రాజకీయ కుట్ర అని "ఇజ్వెస్తియా"పర్ణించింది. దానిని గురించి వి. లాస్తేవ్ "ఇజ్వెస్తియా"లో వ్రాస్తూ యిలా అన్నారు: జారింగ్‌ను కలుసుకొనేందుకు ప్రతినిధిని నియమించడంలో ముందు జాప్యంచేశారు ఇప్పుడు సంభాషణల మార్గాన్ని వదలి మరో తీవ్రమైనపనే చేస్తున్నారు. 1967 నవంబరు 22నాటి భద్రతాసంఘం తీర్మానానికి అనుగుణంగా మధ్యప్రాచ్య సంక్షోభానికి రాజకీయ పరిష్కారం సాధించేటందుకై అన్ని పక్షాలవారికీ అంగీకార యోగ్యమైన విధానాన్ని పట్టుకోవడం యుద్ధవిరమణ ఒప్పందంయొక్క లక్ష్యం. ఇజ్రాయలీప్రభుత్వం ఇప్పుడనుసరిస్తున్న పద్ధతి దానికి పూర్తిగా విరుద్ధం న్యూయార్కు సంభాషణలు ఇజ్రాయలు చెప్పినట్లు సాగుతున్నట్లు విజేతలు, విజేత పక్ష జరుగుతున్నట్లుగా వాతావరణం సృష్టించడానికై ఇజ్రాయలీ పాలక వర్గాలు ప్రయత్నిస్తున్నాయి. జారు అనుసరిస్తున్న అవరోధ కల్పన విధానం యీ కుట్రలో ప్రస్ఫుటం అవుతుంది.

తాత్కాలిక యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఐక్యఅరబ్ రిపబ్లిక్ అతిక్రమిస్తున్నదని భ్రమింపజేస్తూ ఆరోపణలు నిర్విరామంగా సాగించి సూయెజ్‌కాలువ ప్రాంతంలోని యథార్థ పరిస్థితి గురించిన సత్యం తెలియకుండా చెయ్యాలని టెల్ అవీవ్. దానిని ఒకవరచ పాశ్చాత్య రాజ్యాలూ ప్రయత్నిస్తున్నాయి.

సంక్షోభానికి రాజకీయ పరిష్కారం సాధించేటందుకు ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం చాలా పట్టుదలగా పనిచేస్తూంది. అందుకై నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకొంటూంది. దానిని గురించి లాస్తేవ్ యిలా వ్రాస్తున్నారు: "ఇక ఇజ్రాయిలు వ్యవహారం న్యూయార్కులో సంభాషణలు జరగకుండా అవరోధాలు కల్పించే విధానాన్ని అది అనుసరిస్తూంది అంతేకాదు. సూయెజ్ కాలువ తూర్పు ఒడ్డున 'బర్లెవ్‌శ్రేజి'ని నిర్మించి ఆ అవరోధాల్ని హెచ్చుచేయ ప్రయత్నిస్తూంది. అక్కడ కొత్త దుర్గాలు నిర్మిస్తుంది. అంతేతో కాలేదు. సూయెజ్ కాలువప్రాంతంలోఅపకారచర్యలు తీసుకొనేహక్కును అది మిగుల్చుకొంటుంటుంది. అంటే, ఐక్య అరబ్ రిపబ్లికుయొక్క షిపిజీ స్థానాలపీద సైనిక చర్యలు తీసుకుంటుందన్న మాట. మధ్యప్రాచ్య సంక్షోభం రాజకీయ పరిష్కారానికి సమావేశాలు జరవగలఅవకాశాలను భగ్నం చేస్తున్న ఇజ్రాయలూ, దాని వెనుక అదే మార్గాన నడుస్తున్న వారూ చాలా పెద్ద బాధ్యతనే ఎత్తుకుంటున్నారనాలి. ఇజ్రాయలు దురాక్రమణ నీతి మధ్యప్రాచ్య పరిష్కారమార్గాలకు ప్రతిబంధకంగా వుంది.

ఇండియా సహకారంతో పరిశ్రమల స్థాపనకు ఫిజీ ద్వీపవాసుల ఆసక్తి

న్యూఢిల్లీ, జనవరి 3

ఫిజీ ద్వీపాలలోని సువానగరంలో ఇటీవల జరిగిన భారతీయ వాణిజ్య ప్రదర్శన ఫలితంగా అక్కడి ఉత్పత్తి సంస్థలు రెండు మూడు భారతదేశ సహాయంతోనూ, సాంకేతిక సహకారంతోనూ సంయుక్తంగా ఉత్పత్తి కార్యక్రమాన్ని చేపట్టేవిషయంలో ఆసక్తిని కన్పరచినట్లు తెలుస్తున్నది. ఈ వాణిజ్య ప్రదర్శన ఫలితంగా ఫిజీ ద్వీపాలలోని సువానగరంలో 16 సంస్థలు డీసెల్ ఇంజన్లు, పంపుసెట్లు, జెనరేటర్లు, గోడ గడియారాలు, జవుళులు, తోలు సామగ్రి, గృహోపకరణ సామగ్రి, ప్లాస్టిక్ సామగ్రి మొదలైన భారతీయ ఉత్పత్తులను ఫిజీ ద్వీపాలలో అమ్మేందుకు బాధ్యతను స్వీకరించగల సంస్థలను నెలకొల్పాయి.

"బసుమతి" పత్రికను తిరిగి ప్రారంభించే సమస్యపై సంప్రదింపులు

కలకత్తా, జనవరి 3

ఇటీవల జోర్హాట్ నుంచి కలకత్తా మీదుగా ఢిల్లీ తిరిగి వెడుతూ రేడియో, సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ కలకత్తాలో ఐదు గంటల సేపు ఆగారు. బసుమతి పత్రికా వ్యవహారం గురించి, ఈ పత్రికలో సంబంధం ఉన్న వివిధ పక్షాల వారిలో శ్రీ గుజ్రాల్ రాజ్‌భవన్ వద్ద చర్చించారు.

ఈ విషయం గురించి, బసుమతి పత్రికాతో సంబంధం ఉన్న వివిధ పక్షాల వారితో ఇంకా చర్చించవలసి ఉందని అభిప్రాయపడ్డామని శ్రీ గుజ్రాల్ ప్రకటించారు. తదుపరి చర్చలు ఢిల్లీలో త్వరలోనే జరుగుతాయి.

నయురుజాతీయదినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి శుభాభినందనలు

న్యూఢిల్లీ, జనవరి 3

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నయురు రిపబ్లిక్ జాతీయ దినోత్సవం సందర్భంగా నయురు అధ్యక్షునకు ఈ క్రింది సందేశం పంపారు.

"మీదేశ జాతీయ దినోత్సవం సందర్భంగా మీకూ, మీ ప్రభుత్వానికీ, మీప్రజలకూ భారతప్రభుత్వం తరఫునా, భారత ప్రజల తరఫునా నాహృదయపూర్వక అభినందనలు. మీకు ఆరోగ్య, సౌఖ్య సంపదలు చేకూరాలనీ, మీ ప్రజలు ప్రగతి పథంలో సౌభాగ్యంతో వర్ధిల్లాలనీ మా ప్రగాఢమైన ఆకాంక్ష."

ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతుల అభివృద్ధికి త్వరలో సర్వే ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 3 (పి.టి.ఐ)

సాలీనా 250 కోట్ల మేరకు విదేశాలకు ఇంజనీంగ్ సామగ్రిని ఎగుమతి చేయాలన్న లక్ష్యాన్ని సాధించే ఉద్దేశంలో మన దేశంలోని ఇంజనీరింగ్ పరిశ్రమల ఉత్పాదక శక్తిని విదేశాలలో ఇంజనీరింగ్ సామగ్రికి లభించే మార్కెట్లను గురించి ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతుల అభివృద్ధి సంస్థ త్వరలో సర్వే జరుపనున్నది.

ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతుల అభివృద్ధి సంస్థ అధ్యక్షులు లోనశ్ సింగ్ పత్రికా ప్రతినిధులకు ఈ సమాచారాన్ని వెల్లడిచేస్తూ మన పారిశ్రామిక ఉత్పాదక శక్తిని సర్వే చేయడంవల్ల ఏయే పరిశ్రమ ఉత్పాదకశక్తి అవసరాల మేరకు తగినంతగా లేదో స్పష్టమవుతుందని ఆ లోపాలను భర్తీచేయడానికి తగు చర్యలను తీసుకొన వచ్చని తెలిపారు

నాలుగవప్రణాళికా కాలంలోఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతుల లక్ష్యాన్ని 250 కోట్ల రూపాయలకు అందుకొనాలని ప్రభుత్వం నిర్ణయించినదని, ఈ లక్ష్యాన్ని సాధించడం పరిశ్రమకు ఏమీ ఇబ్బంది కాదని, ఇంజనీరింగ్ పరిశ్రమను తగు విధంగా పరిపుష్టం చేయవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం పరిశ్రమ రెండూ కృషి చేసి లక్ష్యాన్ని అందుకొనవచ్చని లోనశ్ సింగ్ అభిప్రాయపడినారు

ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతులు ఈ మధ్య తగ్గాయని, ముడిసరుకుల కొరతే దీనికి కారణమని లోనశ్‌సింగ్ అన్నారు. ఈ పరిశ్రమకు అవసరమైన ఉక్కును అందచేయడానికి తక్షణ కార్యక్రమాన్ని చేపట్టాలని, కొత్త ఉక్కు కర్మాగారాలను వీలయినంత త్వరగా ఏర్పాటు చేయాలని ఉక్కు ఉత్పత్తిలో మిగులును సాధించాలని ఆయన సూచించారు. ఇంజనీరింగ్ సాఫ్టగ్రి రవాణాకు నౌకలు దసూలు చేసే రవాణా చార్జీలు అధికంగా ఉన్నాయని వానిని తగ్గించవలసిన అవసరం ఉన్నదని కూడా లోనశ్‌సింగ్ అన్నారు.

పశ్చిమ యూరప్‌లో హిమపాతం

లండన్, జనవరి 3 (రాయిటర్, ఎ. పి)

పశ్చిమ యూరప్‌లోని పెక్కుప్రాంతాలలో హిమపాతంవల్ల పారజీవనం దాదాపు స్తంభించింది.

నూతనసంవత్సరాదినాడు జరిగిన ప్రమాదాలలో పలువురు మరణించారు. అనేకమంది గాయపడ్డారు, కొందరికి ప్రయాణాలు మధ్యలో ఆగిపోయాయి. వేలాది మంది ప్రజలు ఇల్లు కదలకుండా ఉండిపోవలసి వచ్చింది.

మధ్యధరా సముద్ర ప్రాంతంనుండి వచ్చిన ఒక తుపానులో తీవ్రమైన ఆస్తినష్టం జరిగింది. చెట్లు కూకటివేళ్లతో కూలిపోయాయి. కార్లు కొట్టుకు పోయాయి. ఇలా సుమారు 70 కార్లు దెబ్బతిన్నాయి.

దక్షిణ ఫ్రాన్స్‌లో మంచుతుఫాను ఫలితంగా 10 మంది మరణించారు. మరికొందరి జాడ తెలియడంలేదు.

దక్షిణ నార్వేలో ఒక నిండుచూలాలిని అస్పత్రికి తీసుకువెడుతున్న విమానంకూలిపోయి, ఆమె, విమాన సిబ్బందికి కూడా మరణించారు.

నేపిల్స్ సమీపంలో వర్షాలలో కొండ చరియకూలి నలుగురు మరణించారు

స్పెయిన్‌లో గత 22 సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా చలిగాడ్పులు వీస్తున్నాయి.

స్విట్జర్లాండ్‌లో కొన్నిచోట్ల ఉష్ణోగ్రత, సీరు గిడ్డ కట్టేసున్నా డిగ్రీ(సెంటిగ్రేడ్)ల కంటే 36 నుండి 40 డిగ్రీల వరకు తక్కువగా ఉంటున్నది.

మాస్కోలోనూ, డెన్మార్క్‌లోని పెక్కు ప్రాంతాలలోనూ నిన్న పగలు ఎంత కనిపించినప్పటికీ ఉష్ణోగ్రత తక్కువగానే ఉంటున్నది.

లూయీ రేవు పట్టణంలో భారతీయ చేనేత వస్త్ర ప్రదర్శనశాల

న్యూఢిల్లీ, జనవరి 3

లూయీ రేవు పట్టణంలో అఖిలభారత చేనేత వస్త్ర విక్రయసహకార సంఘం తాలూకు చేనేతవస్త్రాల ప్రదర్శనాలయానికి గత నెల 31వతేదిన మారిషస్ దీవుల ప్రధానమంత్రి శ్రీ శివసాగర్ రామ్‌గులామ్ ప్రారంభోత్సవంజరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ మారిషస్, భారతదేశాలమధ్య స్నేహ సంబంధాలు దృఢపడడానికి 1970లో ఎక్కువ కృషిజరిగిందనీ, 1970జూన్‌లోభారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మారిషస్ సందర్శించారనీ అన్నారు. ఆయన తమ ప్రసంగమలో భారతదేశంలో తయారైన చేనేత వస్త్రాలు చాలా ప్రశస్తమైనవనీ, ఈవస్త్రాలయం నెలకొల్పడంద్వారా ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలు దృఢపడగలవని తాము ఆశిస్తున్నామనీ అన్నారు. ఈ సమావేశానికి మంత్రులు, శాసన సభ్యులు ప్రముఖ వాణిజ్య వేత్తలు, వివిధ దేశాల దౌత్య ప్రతినిధులుకూడా విచ్చేశారు.

బనారస్ పట్టుచీరలు, కంచీపురం, బెంగుళూరు పట్టుచీరలు, అద్దకం వస్త్రాలు దుప్పట్లు, తువాళ్ళు, తివాచీలు మొదలైనవి ఇందులో ప్రదర్శనకు పెట్టారు.

లఘుపరిశ్రమల ద్వారా నే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం సాధ్యం

మంత్రి జి. సి. వెంకన్న అభిప్రాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 3

దేశంలో పెచ్చు పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య చిన్న తరహా, గృహ పరిశ్రమల ద్వారా మాత్రమే పరిష్కారం కాగలదని భారీ పరిశ్రమల స్థాపనవల్ల ఈ సమస్య పరిష్కారం కాదని చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జి. సి. వెంకన్న నిన్న ఇక్కడ అభిప్రాయపడ్డారు.

చిన్నతరహా పరిశ్రమల సర్వీసు ఇనిస్టిట్యూట్ పక్షాన ఏర్పాటు చేసిన "యువ ఇంజనీర్లకు పారిశ్రామిక నిర్వహణలో శిక్షణ తరగతుల" సమాప్తి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా శ్రీ వెంకన్న పాల్గొన్నారు. ప్రస్తుతం పారిశ్రామిక వాడలులేని జిల్లాలలో ప్రభుత్వ సహాయం పొందే పారిశ్రామిక వాడలను నెలకొల్పనున్నట్లు, సాంకేతిక సలహా సహకారాలను అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో చిన్నతరహా పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషను పక్షాన ఒక టెక్నికల్ సెల్‌ను నెలకొల్పనున్నట్లు కూడా ఆయన ప్రకటించారు చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు బ్యాంకులు అప్పులు ఇచ్చేట్లుగా ప్రభుత్వం చూడగలదని ఆయన హామీ ఇచ్చారు.

టెక్నికల్ ఇనిస్టిట్యూట్స్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసినవారు ఉద్యోగార్థులై తిరుగవలసిన అవసరం ఉండరాదని, నూతన పరిశ్రమల స్థాపనకు వారు నర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి అవసరమైన పరిశ్రమల స్థాపన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ఆయన చెప్పారు.

పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర లాఢర్ తమ ప్రసంగంలో, దాదాపు 30 వేల మంది భారతీయ నిపుణులు విదేశాలలో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం పట్ట భద్రులౌతున్న వారిలో 15 శాతం విదేశాలకు ఉద్యోగాలకై వెళ్తున్నారని చెప్పారు.

దేశంలో దాదాపు 29 లక్షల మంది నిరుద్యోగులున్నారని, వారిలో 14 లక్షల మంది విద్యావంతులని, మన రాష్ట్రంలోని 1-40 లక్షల మంది నిరుద్యోగులున్నారని వారిలో ఏడు వేల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులని ఆయన వివరించారు.

లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సి. మాధవరెడ్డి శిక్షణ తరగతులలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికేట్లు అందజేశారు.

రామన్నపేటలో అంబేద్కర్ వర్ధంతి

రామన్నపేట, జనవరి 3

నల్లగొండజిల్లా రామన్నపేటలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 14వ వర్ధంతి ఇటీవల జరిగింది. ఈసందర్భంగా కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి గ్రామసర్పంచు శ్రీ ఐతె వెంకటయ్య అధ్యక్షత వహించారు.

దేశానికి, ముఖ్యంగా షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతుల వారికి డాక్టర్ అంబెద్కర్ చేసిన సేవలను సమావేశంలో గానన సభ్యురాలు శ్రీమతి కె. ఈశ్వరీబాయి వివరించారు.

అంతకుముందు శ్రీ కె. ఆనందం ముఖ్యఅతిథులకు స్వాగతం చెప్పారు.

సమాజాభివృద్ధికై సేవ చేయవలసిందిగా శాసనసభ్యుడు శ్రీ కొండాలక్ష్మన్ బాపూజీ హరిజనయువకులను కోరారు.

షెడ్యూలుకులాల హక్కుల సంరక్షణ సంఘం కార్యదర్శి శ్రీ బి. మునుస్వామి, సభ్యుడు శ్రీ ఎ. ఆర్. నారాయణ ప్రసంగించారు.

శ్రీ కె. లక్ష్మయ్య వందనసమర్పణ చేసారు.

ప్రధాని ప్రతిపాదనను త్రోసిపుచ్చాలని సమితి నాయకుని విజ్ఞప్తి

సికిందరాబాద్, జనవరి 3

తెలంగాణా ప్రజలకు ప్రధాని ప్రతిపాదనలు ఆమోదయోగ్యం కానటువంటివిగా ఉన్నాయి కాబట్టి తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధాని సూచించిన ప్రతిపాదనలకు విలువనివ్వకుండా తృణీకరించాలని తెలంగాణా ప్రజాసమితి అగ్రనాయకత్వాన్ని సికింద్రాబాద్ ప్రజాసమితి కార్యవర్గసభ్యుడుగోపాలకృష్ణయాదవ్ కోరాడు.

ఈ సమస్యను రెండేండ్లుగా మూలకు నెట్టి మధ్యంతర ఎన్నికలు సమీపించగానే సమస్యా పరిష్కారానికి ప్రతిపాదనలంటూ తన పార్టీ ప్రయోజనాలకోసం రాజకీయ జూదం ఆడుతున్న ప్రధాని ఎత్తుగడలో చిక్కుకోవలదని ప్రజాసమితి నాయకత్వాన్ని కోరుతున్నాను. యావత్ తెలంగాణాలో ప్రజాదరణ పొంది రాజకీయంగా ప్రాముఖ్యంపహించిన "తెలంగాణా ప్రజాసమితి"ని బలహీన పరచకుండా ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రతిష్టంభనచేసి సాధించవలసిన ప్రత్యేక రాష్ట్రాన్ని, ప్రధాని దయాసురాగాలపై ఆధారపడనివ్వడం శోచనీయం-అని శ్రీ ఎస్.గోపాలకృష్ణ జారీచేసిన ప్రకటనలో అన్నారు.

1977 లో తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసనసభ్యులలో మూడింట రెండు వంతుల మెజారిటితో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును కోరవచ్చనే ప్రధాని ఇందిరాగాంధీ ప్రతిపాదన తెలంగాణా ప్రజల మనోభీష్టానికే గొడ్డలి పెట్టలా ఉంది. 1956 లో తన తండ్రైన ప్రధాని శ్రీ॥ శ్రీ॥ పండిత్ జవాహర్‌లాల్ నెహ్రూ చేసిన ప్రతిపాదననే ఇప్పుడు ప్రధాని ఇందిరాగాంధీచేయడాన్ని గమనించాలి. అయితేళ్ల తర్వాత కావలిస్తే విడిపోవచ్చని 1956లో తన తండ్రి ఇచ్చిన వాగ్దానాన్ని గౌరవించని ప్రధాని ఇందిరాగాంధీ, ముందు ముందు తన (ఇందిరాగాంధీ) ప్రతిపాదనను వచ్చే ప్రధాని గౌరవిస్తారని నమ్మక మేమిటి? తెలంగాణా ప్రజల గాఢవాంఛను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక తెలంగాణా తప్పితే ఇతర ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను తృణీకరించాలని కేంద్ర ప్రజాసమితిని కోరుతున్నాను.

ఈజిప్టులో బ్రిటిష్ కామెట్ విమానాల వాడకం నిలిపివేత

కైరో, జనవరి 3 (రాయిటర్)

అరబ్ విమానయాన సంస్థ ఉపయోగించే బ్రిటిష్‌కామెట్ విమానాలలో ఒకటి నిన్న లిబియాలో కూలి పోవటంతో ఈ విమాన సంస్థ అధికారులు బ్రిటిష్ కామెట్ విమానాల వాడకాన్ని గాని ప్రస్తుతానికి ఆపివేశారు. ఈ విమానాల స్థానే మరొకరకం విమానాలను ఈ సంస్థ వారు ప్రవేశ పెట్టనున్నారు.

నిన్న లిబియాలో నాలుగు ఇంజన్ల బ్రిటిష్ కామెట్ విమానం కూలిపడి 19 మంది ప్రయాణికులు విమాన సిబ్బంది ఏడుగురు దుర్మరణం పాలైనారు.

సిహనౌక్ ప్రభుత్వాన్ని గుర్తించాలని సింహళానికి అభ్యర్థన

కొలంబో, జనవరి 3 (ఎ.ఎస్.పి.)

పెకింగ్‌లోఉన్న పదవీభ్రష్టుడైన కంబోడియా అధినేత నారొడమ్ సిహనౌక్ ప్రభుత్వాన్ని గుర్తించవలసినదిగా ఆ ప్రభుత్వ విదేశాంగ మంత్రి సారిన్‌చాక్ సింహళ ప్రభుత్వాన్ని కోరాడు. నిన్న సారిన్‌చాక్ ఇక్కడికి వచ్చారు. సిహనౌక్ ప్రభుత్వం కంబోడియాలో మూడింట రెండు వంతుల ప్రాంతంపై అధికారాన్ని కలిగి ఉన్నదని ఆయన సింహళ ప్రధాని శ్రీమతి బండారు నాయకెకు తెలిపారు.

సిహళం ఇంతవరకు సిహ నౌక్ ప్రభుత్వాన్ని గాని జనరల్ లాన్‌నార్ ప్రభుత్వాన్ని గాని గుర్తించలేదు.

పాకిస్తాన్‌లో అధిక ధరల నిరోధానికై ప్రభుత్వానికి భుట్టో హెచ్చరిక

కరాచి, జనవరి 3 (రాయిటర్)

ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను నిరోధించకపోతే ప్రజలు అధిక ధరలకు నిరసనగా జరిగే ప్రదర్శనలను తమ పార్టీ బలపరచగలదనీ పీపుల్స్ పార్టీ నాయకుడు జుల్‌ఫికార్‌అలీ భుట్టో నేడు ప్రకటించారు.

ధరలపెరుగుదలమున్ముందురానున్న ఆర్థిక క్లిష్టతలను సూచించుతున్నదని ఆర్థిక పరిస్థితి విషమించితే కొత్త రాజ్యాంగం రచన కూడా నిష్ప్రయోజనం కాగలదని భుట్టో పేర్కొన్నారు. ప్రభుత్వం చౌకధరల దుకాణాలను ఏర్పాటు చేయాలని గోధుమ నిలువలను అమ్మకానికి విడుదలచేయాలని వర్తకులు అధికలాభాలు ఆర్జించడాన్ని నిరోధించాలని మేకల ఎగుమతులను ఆపివేయాలని ఆయన సూచించారు.

జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా ఉత్తరాలపై ప్రత్యేక తపాలా ముద్ర

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.పి.ఐ)

మద్రాసులో జరుగుతున్న నాల్గవ జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా ఈ నెల 8 నుండి 15వ తేదీ వరకు దేశంలోని 18 తపాలా కార్యాలయంనుండి ఐట్వాడా అయ్యే తపాలా వస్తువులపై ప్రత్యేక నినాదంగల తపాలా ముద్రను వేస్తారు.

గత 29వ తేదీనుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన ఈ నెల 15వ తేదీవరకు జరుగుతుంది.

హిందీ, ఆంగ్లభాషలలో జాతీయపుస్తక ప్రదర్శన 1970, మద్రాసు నద్గ్రంథమే నన్నిత్రుతు అనే అర్థంతో ఈ నినాదం ఉంటుంది.

పొగ త్రాగటం వల్ల కలిగే నష్టాలను గురించి ప్రచారం

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉద్యమం

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్ ఐ)

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నతన కార్యాలయాలన్నింటిలోనూ సమావేశ స్థలాల నుండి సిగిరెట్ బూడిదపడపడేసే "ఆష్ట్రే"లను తొలగించివేసింది.

పొగ త్రాగటం వల్ల పెచ్చు పెరిగిపోతున్న కీడును గూర్చి ఆందోళనను వ్యక్తం చేసేందుకై సమావేశ స్థలాలలో ఎవ్వరూ పొగ త్రాగకుండేట్లు నిర్ణయం చేసుకోవాలని కోరుతూ ప్రపంచ ఆరోగ్య సభ ఇటీవల ఒక తీర్మానాన్ని ఆమోదించిన ఫలితంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ పైచర్య అమలు జరిపింది.

పొగత్రాగటానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడపాలని ప్రభుత్వాలను కోరటమే కాక ఆస్పత్రులలోనూ, బహిరంగ ప్రదేశాలలోనూ ప్రయాణం చేస్తున్న వాహనాలలోనూ, పొగ త్రాగటాన్ని నిరసించాలనీ, పొగ త్రాగటం వల్ల కలిగే నష్టాలనుగూర్చి బహుళ ప్రచారం చేయాలనీ కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ కోరింది.

వైద్య, ఆరోగ్య సంస్థలు విద్యార్థులకు పొగత్రాగటం వల్ల కలిగే నష్టాలనుగూర్చి బోధ చేయాలని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ విజ్ఞప్తి చేసింది.

ఈనెల 10న మాధ్యమిక విద్యామండలి వార్షికోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 3

1970లో జరిగిన పరీక్షలలో అత్యుత్తమంగా తెలివితేటలను ప్రదర్శించిన విద్యార్థులకు యోగ్యతాపత్రకాలు, బహుమతులు, యోగ్యతా పత్రికలు ఇచ్చేనిమిత్తం మాధ్యమిక విద్యా వ్యవహారాల కేంద్ర మండలి వార్షికోత్సవం న్యూఢిల్లీలో ఈనెల 10వ తేదీన జరుగుతుంది. ఈ సమావేశానికి ఢిల్లీ పరిపాలనాసంస్థ కార్యనిర్వాహక మండలి ముఖ్యసభ్యుడు శ్రీవిజయకుమార్ మల్హోత్రా అధ్యక్షత వహిస్తారు. కేంద్ర ప్రభుత్వ విద్యా, యువజన సేవా వ్యవహారాలమంత్రి ప్రొఫెసర్ వి.కె.ఆర్.వి.రావు విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తారు.

నిర్ణీత రేటు కన్నా ఖమ్మం జిల్లాలో ధాన్యానికి తక్కువ ధర చెల్లింపు

ఖమ్మం, జనవరి 3 (పి.టి.ఐ)

వరి ధాన్యానికై ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా క్వింటాల్‌కు రెండునుండి మూడు రూపాయలు తక్కువగా ప్రభుత్వ ఆహారధాన్యాల కార్పొరేషన్ ఏజెంట్లు ఖమ్మంజిల్లాలో చెల్లించుతున్నారు. ముతకరకం మధ్యరకం ధాన్యాని, రెండిని ముతక ధాన్యం క్రిందనే లెక్కకట్టి ధర చెల్లించుతున్నారని కొన్ని స్థలాలలోకొన్న ధాన్యాన్ని ప్రభుత్వం ఆహార ధాన్యాల కార్పొరేషన్ గోదాములకు చేర్చడానికి అయ్యే లారీచార్జీలనుకూడా వసూలు చేస్తున్నారని తెలుస్తున్నది.

ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యుడు కోట పున్నయ్య నాయుడుగారు ప్రతిపక్ష వర్గంలో ఒకటి కలెక్టర్‌ను కలసి అక్రమ జరుగు తెలియచేసినది.

ఢిల్లీ అకాలీదళ్ నాయకుని అరెస్టు

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

అకాలీదళ్ ఢిల్లీ విభాగంలో సంర్ పతేసింగ్ వ్యతిరేక వర్గం అధ్యక్షుడు శ్రీ జతేదార్ రాజ్‌పాల్‌సింగ్, 17 మంది కార్యకర్తలు శాంతి భద్రతలకు భంగం కలిగించిన కారణంగా వారిని పోలీసులు అరెస్టు చేశారు.

గురుగోవింద్‌సింగ్ జయంతి సందర్భంగా రకాబ్‌గంజ్ గురుద్వారా వద్ద ధర్నా జరిపి, చట్ట సమ్మతం కాని గురుద్వారా ప్రబంధక కమిటీయాజమాన్యాన్ని రద్దు చేయాలని కోరుతూ శ్రీ జతేదార్ రాజ్‌పాల్‌సింగ్ తదితర అకాలీ కార్యకర్తలు ఊరేగింపు జరిపారు.

రాజ్‌పాల్‌సింగ్ వద్దానికిచెందిన ఇద్దరు ప్రధాన కార్యదర్శులు కూడా ఈ అరెస్టు యినవారిలో ఉన్నారు.

కమ్యూనిస్టుల మధ్య ఘర్షణ జరిగినచోట రెండుమృతదేహాలు లభ్యం

కలకత్తా, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఉత్తర కలకత్తాలోని ఛటర్జీ రోడ్డులో బార్నగార్‌వద్ద ఒక గంటలో తుపాకీ గుండ్ల గాయాలుగల ఇద్దరు యువకుల మృతదేహాలు నేటి ఉదయం కనిపించాయి.

ఈ ప్రదేశంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు, మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు మధ్య నిన్న తీవ్ర ఘర్షణ జరిగినది.

శివ బాలయోగి

హైదరాబాద్, జనవరి 3

మొన్న నగరానికి వచ్చిన శ్రీ శివబాలయోగి 5వ తేదీవరకు నగరంలోఉంటారు. ఆయన నారాయణగూడాలోని తాకూర్ భుట్టాసింగ్ - నర్సింగ్ సోదరుల నివాసంలో బసచేస్తున్నారు. 6వ తేదీ నుండి బాసర్, వేములవాడ, ధర్మపురి మొదలైన క్షేత్రాలను సందర్శించి, 11వ తేదీ నగరానికి తిరిగివస్తారు. 14వ తేదీవరకు ఇక్కడ ఉంటారు.

తెలంగాణా సాధనకు అధికార కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రకటన

హైదరాబాద్, జనవరి 3

ప్రస్తుత సమయంలో ప్రత్యేక రాష్ట

ప్రాథమికోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరిలో 'ధర్నా'

విజయవాడ, జనవరి 3

ఆంధ్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. ఈ సమావేశానికి ప్రదేశ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ పిళ్ళా నుబ్బారావు అధ్యక్షత వహించారు.

సమావేశంలో ప్రదేశ్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ఫెడరేషన్ వహాన అపరిష్కృత సమస్యల పరిష్కారానికి, ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ మార్పు బాలకృష్ణమ్మ విడుదలకు, ప్రథమదశ ఆందోళనా కార్యక్రమంలో గావించిన కృషిని వివరించారు. గత రెండు మాసాలుగా మునిసిపల్ ఉపాధ్యాయుల జీతాల సమస్యపై సాగుతున్న ఆందోళనను, ఈ సమస్యపై శాసనసభలో జరిగిన చర్చను శ్రీ సింగరాజు తన రిపోర్టులో వివరించారు

ఆయా జిల్లా సంఘాల రిపోర్టులను శ్రీ జయంతి రామలక్ష్మణమూర్తి శ్రీ వీ. వెంకటస్వామి, శ్రీ ఎ. రామలింగస్వామి' శ్రీ పిళ్లా నుబ్బారావు, శ్రీ డి. సామ్యూల్, శ్రీ యస్. నుబ్బారావు, శ్రీ ఆర్. సీతారామారావు. శ్రీ ఎస్. అబ్దుల్ ఖాదర్, శ్రీ వి. వి. కృష్ణారెడ్డి, శ్రీ ఎల్. ఎల్లారెడ్డి, శ్రీ ఆర్. రంగనాయకులు వివరించారు.

చర్చలఅనంతరంఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఆందోళనా కార్యక్రమంలో ద్వితీయ ఘటంగా ఫిబ్రవరి 1971లో 'ధర్నా' జరపాలని కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

1971 మేనెలలో విజయవాడలోజరుగు రాష్ట్ర ఫెడరేషన్ రజతోత్సవం, విద్యా మహాసభల నిర్వహణకు శ్రీ సింగరాజు రామకృష్ణయ్యను కన్వీనరుగా సన్నాహక సంఘాని ఎన్నుకొన్నారు.

నిర్బంధాలకు గురైన ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యకర్తలకు, ఉపాధ్యాయులకు సహాయ పరడానికి ఒక రక్షణ కమిటీని శ్రీ జయంతి రామలక్ష్మణమూర్తి కన్వీనరుగా ఏర్పాటు చేశారు.

మునిసిపల్ ఉపాధ్యాయుల జీతాలు వెంటనే అందచేయాలని ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు అందేలా చూడాలని, కామన్ పేటర్న్ సెలవులరిస్టులో సంక్రాంతి పండుగకు సెలవులు పెంచాలని మొదలగు తీర్మానాలు ఆమోదించారు.

జనగామ తాలూకా జనసంఘ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

జనగామ, జనవరి 2

జనగామ తాలూకా జనసంఘం కార్యకర్తల సమావేశం గతనెల 27వ తేదీన స్థానిక ధర్మశాలలో రాష్ట్ర సంఘ కోశాధికారి శ్రీ వి. యల్. దేశ్‌ముఖ్ అధ్యక్షతన జరిగింది.

జిల్లా జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఇందూరి శ్రీనివాసరావు సమావేశంలో పాల్గొన్నారు తాలూకాలోని అన్ని గ్రామాలనుండి దాదాపు రెండువందల మంది కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశంలో ఈక్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రతిగ్రామంలోను జనసంఘం శాఖలు ఏర్పాటుచేసి వచ్చే మధ్యాంతర ఎన్నికలలో లోక్‌సభకు పోటీచేయుటకు నిర్ణయించారు.

మాతన సంవత్సర కార్యవర్గానికి ఈ క్రిందివారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు;

అధ్యక్షుడు శ్రీకేశోజు కుమారస్వామి, ఉపాధ్యక్షుడు: శ్రీబొద్ద లింగయ్య, కార్యదర్శి: శ్రీఎర్రం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శులు: శ్రీ పంచారాంరెడ్డి, శ్రీ వి. రామారావు, కోశాధికారి: శ్రీ మారం లక్ష్మీనారాయణ

మరి ఐదుగురు సభ్యులు.

సవరణ

29-12-70వ తేదీన యీ కార్యాలయము నుండి జారీ చేయబడిన టెండరు నోటీసుకు జత పరుపబడిన యూనిట్ల లిస్టులో యూనిటు నెం. 321 తుప్రాన్‌కు ఎదురుగా 6వ కాలములో ఒక తప్పు అచ్చు మా దృష్టికి వచ్చినది. అక్కడ యిప్పుడు వున్న 100కు బదులు 1000 (అక్షరాలా ఒక వేయి) వుండవలెను.

అటవీ శాఖాధికారి,
ప్రభుత్వ వ్యాపార మండలము,
హైదరాబాద్-4. (ఆంధ్ర)

నోటీసు

తే. 28-12-70వ తేదీన ప్రభుత్వ వ్యాపార మండలం అటవీశాఖాధికారికి తనకు అటులు కొనుగోలు చేయుటకుగాను హెంతర్డు కోరబడుతూ చేయబడిన ప్రకటనలోని షరతులలో 11వ షరతుకు కొంది మార్పుగా. ప్రభుత్వ వ్యాపార మండల అటవీశాఖాధికారి కార్యాలయము, హైదరాబాద్‌లో తే. 19 జనవరి, 1971వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు తుని కి అటులు కొనుగోలు చేయుటకు టెండర్లు స్వీకరించబడునని యిందు మూలముగా ప్రకటించనైనది.

అటవీశాఖాధికారి,
ప్రభుత్వ వ్యాపార మండలము,
హైదరాబాద్

పోయినయౌవనము సమకూర్చుకొనండి

పురుష వ్యాధులకు, బలము ఉత్సాహము యౌవనము పొందుటకు

స్త్రీల వ్యాధులకు, బహిష్టు సంబంధమైన శూలలతో సంవత్సరముల కొంది మాతృత్వము ధరించక అంటువ్యాధులే కాక గర్భస్థ వ్యాధులకు చికిత్సచేయబడును కావున మీరు నివారణ కొరకుగాను స్వయంగా డా॥ చౌదరి (గవర్నమెంటు రిజిస్టర్డు) గారిని ఉదయం గం. 9 నుండి మ॥ 1-00 సా॥ 4-00 నుండి 8-00 గంటలవరకు సంప్రదించండి. ఆదివారంకూడా తెరచియుండును.

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్ టాకీసు ఎదుట, జాంబాగ్ రోడ్, హైదరాబాద్.

నిజామాబాద్ రజకజన సేవాసంఘం నూతన భవనానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 3

రజకజన సేవాసంఘం నూతన భవనానికి ఇటీవల రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు. నిజామాదాద్ దోబీగల్లిలో జరిగిన ఈ పారంభోత్సవ సభకు వేలాది మందిహాజరైనారు. మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ చెంచురామనాయుడు అధ్యక్షత వహించారు.

నిజామాబాద్ పురపాలక సంఘం సభ్యుడు శ్రీ వీరేందర్ మంత్రులను పరిచయం చేశారు. పురపాలక సంఘం సభ్యుడు శ్రీ లింగం స్వాగతోపన్యాసం చేశారు. ఆంధ్రప్రదేశ్ రజక సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. శ్రీరాములు సంఘం కార్యకలాపాలను వివరించే నివేదికను చదివారు.

రజకులందరూ ఐక్యంగాఉండి సహకార సంఘాలద్వారా అభివృద్ధి సాధించాలని మంత్రి శ్రీ తోటరామస్వామిఅన్నారు. వెనుకబడినవర్గాల అభివృద్ధికోసం ప్రభుత్వం విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపట్టినదని మంత్రి శ్రీ చెంచు రామనాయుడు వివరించారు.

శాసనసభ్యుడు శ్రీ కె. వి. గంగాధర్ జిల్లాపరిషద్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. రాజరెడ్డి, పురపాలక సంఘాధ్యక్షుడు డాక్టర్ చక్రధరరావు హైదరాబాద్ మాజీ మేయరు శ్రీ కొండలరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు

జిల్లాకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ఇ. ముత్యంరావుకూడా ప్రసంగించారు.

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎం. లింగం కృతజ్ఞతలతో సమావేశం ముగిసినది.

కడపలో ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికై విజ్ఞప్తి

కడప, జనవరి 3

పట్టణ యువజనకాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సమావేశం పట్టణ యువజనకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీరాజ నారాయణరెడ్డి అధ్యక్షతన యిటీవల జరిగినది.

లింబవరం రామకృష్ణారెడ్డి, జిల్లా యువజనకాంగ్రెసు కన్వీనరు, సమావేశములో పట్టణాభివృద్ధికిగాను తీసుకొనవలసినవివిధ సమస్యలనుగురించి వివరించారు. ఆ పైన ఈ క్రింది తీర్మానములు ఆమోదించారు.

కడప పట్టణములో 'టౌనుహాలు' లేకపోవడము శోచనీయమనీటౌను హాలు నిర్మాణమునుగురించి పట్టణమునిసిపాలిటీ రాష్ట్రప్రభుత్వ ఆర్థికసహాయంకోరవలయునని టౌనుహాలు నిర్మాణముతోపాటుబాలాజీయేటరునుకూడా ఏర్పాటుచేయాలని ఈ విషయమై మున్సిపాలిటీ అధికారులుతగిన శ్రద్ధ గైకొనాలనికూడా కోరుతూ తీర్మానం ఆమోదించారు.

కడపరైల్వేస్టేషను దక్షిణపు దిశనుండి దాదాపు 40 గ్రామాల ప్రజలు కడపకు రావలయునన్న రైల్వేలైను దాటి రావాలని ఆ విధముగా వచ్చునప్పుడు విపరీతమైన రైల్వే గూడ్సు షంటింగులప్పుడు మరికొన్ని సందర్భాలలో ప్రజలు రైలుక్రింద ప్రమాదం కలదని రైల్వే కార్మికులు, రైల్వే డిస్పెన్సరికి పోవలయునన రైల్వేలైనుదాటి రావలయుననీ, రైల్వేలైనుకు దక్షిణమున, వుత్తరమున గల మిల్లులందు పనిచేయు కార్మికులు అను నిత్యము రైల్వేలైను దాటవలసియున్నదనియు, అందువల్ల ప్రమాదం సంభవించే అవకాశము ఎక్కువగా యున్నదిగనుక, రైలురోడ్డుదాటకుండుటకు, పై ప్రమాదాలు జరుగకుండా నివారించు నిమిత్తం, 507 నంబరు రైలుబ్రిడ్జిగుండా ప్రజలు, సైకిలు, కార్లు, వచ్చుటకు రైల్వే అధికారులు అనుమతినివ్వాలనియు, ఈ బ్రిడ్జివరకు ఆటు, యిటు రోడ్డువసతి మునిసిపాలిటీ కలుగజేయగలదనియు, ఈ విషయమై కడపమునిసిపాలిటీ హామీ యిచ్చియున్నది. గనుక జిల్లా కలెక్టర్ రాష్ట్రప్రభుత్వము తగుచర్యలు గైకొనాలని ఒక తీర్మానంలో కోరారు.

ఇరాన్ భారతదేశాలమధ్య వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 3

ఇరాన్, భారతదేశాల మధ్య ఆర్థిక వాణిజ్య, సాంకేతిక సహకార సాధనకై ఏర్పాటైన సంయుక్త సంఘ తృతీయసమావేశానంతరం కుదిరిన ఒప్పందంపై ఈ నెల 30వ తేదీన సంతకాలు జరిగాయి. ఇరాన్, భారత పతినిధివర్గాల మధ్య హెహరాన్‌లో నాలుగురోజులపాటు చర్చలు జరిగిన అనంతరం ఈఒప్పందం తుదిరింది. భారత ప్రభుత్వం తరపున భారత ప్రతినిధివర్గ నాయకులు సర్దార్ స్వరణ్ సింగ్, ఇరాన్ ప్రభుత్వం తరపున ఇరాన్ ఆర్థికశాఖ మంత్రి శ్రీ హుషాంగ్ అన్సారీ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఏలూరులో ప్రభాకర్‌రావు స్మారకార్థం రోలింగ్ షీల్టు బహూకరణ

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జనవరి 3

ఏలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ, ఇటీవల ఇక్కడ అకాల మృతి చెందిన శ్రీ ఎమ్ బి. ప్రభాకరరావు స్మారకార్థం టోర్నమెంట్సు నిమిత్తం స్థానిక టౌన్‌హాలుకు ఒకశాశ్వత రోలింగ్ షీల్డును ఆయనమిత్రులు బహూకరించారు.

యంగ్ స్టర్స్ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌లో విన్నర్స్‌గా వచ్చేవారికి ఒక శాశ్వత వెండికప్పునుకూడా ఇవ్వడానికి నిర్ణయించారు.



పై చిత్రం: అబ్దుల్‌కలామ్ ఆజాద్ పరిశోధనాసంస్థ ప్రచురించిన మూడు గ్రంథాలను ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ ఇటీవల హైదరాబాదులో ఆవిష్కరించిన దృశ్యం.

దిగువ చిత్రం: జాతీయ సమైక్యతపై హషమ్‌అలీ రచించిన గ్రంథాన్ని రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఆవిష్కరించిన దృశ్యం.

శరీరంలో లోహాలు పేరుకొనడం వల్ల వృద్ధాప్యంలో బలహీనత

సోవియట్ శాస్త్రవేత్త ఇన్నా ముఖినా వివరణ

మాస్కో, జనవరి 3

మెండెలీవ్ పట్టికలోని మూలపదార్థాలు ఇంతమించు అన్నీ, ఆహారంతో మానవ శరీరంలోకి వస్తాయి. వానిలో శరీరానికి అత్యవసరమైనవి చాలా వున్నాయి. ఉదాహరణకి అయొడిన్. ఇది థైరాయిడ్ గ్లాండ్ వనికి చురుకుదనం కలిగిస్తుంది. థైరాక్సిన్ హార్మోన్‌లో ఒక భాగం అవుతుంది. మరొకటి కోబాల్ట్. అది గనక శరీరంలో లేకపోతే ప్రాణవాయువు కొరత ఏర్పడుతుంది. సూక్ష్మాతి సూక్ష్మ మూలపదార్థాలు ఎక్కువయినా, మోతాదునరిగ్గా లేకపోయినా శరీరంలో వ్యతిరేక ఫలితాలు కలుగుతాయి.

లైలో రష్యన్ విజ్ఞానశాస్త్ర పరిషత్తులోని వృద్ధాప్య శాస్త్ర విభాగంలో అకాడమీషియన్ వానిలీ లియొనోవ్ ఆధ్వర్యాన శాస్త్రజ్ఞులు ఒక సంగతిని ధృవపరిచారు. శరీరం వయోవృద్ధం అయినప్పుడు రాగి, తుత్తునాగం, మెగ్నీషియం, మొదలైన మూల పదార్థాలు అధికాధికంగా దానిలో చేరుకొంటాయి. మాంసకృత్తులతో చేరి అవి జీవ ద్రవ్యపరిణామంలో అడ్డే పని చేయవు. శరీరానికి బరువులుగా తయారయి కూర్చుంటాయి.

ఇక్కడో ప్రశ్న ఏర్పడుతుంది. వృద్ధాప్యం ఈ మూల పదార్థాలు పోగు పడడానికి కావలసిన అవకాశాలను కలిగిస్తుందా, లేక అవిచేరడంవలన శరీరంలో వృద్ధాప్యం వస్తుందా? అదనంగా చేరిన ఈ లోహాలను శరీరంనుంచి "తొలగించడం" జరిగితే ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది. ఈ పని వేర్వేరాగా చెయ్యొచ్చు. వయస్సులో వున్నప్పుడు ఈ బరువులో పనిలేకుండానే శరీరం తన పని చేసుకుపోగలదు.

ఎలకలమీద పరిశోధనలు జరిపారు. కంప్లెక్సన్స్ అనే కొన్ని ప్రత్యేక రసాయనిక పదార్థాల సాయంతో, వాని శరీరం నుంచి, అదనంగా పేరుకొన్న లోహాలను తొలగించారు. ఈవిధమైన చికిత్సపొందిన ఎలకలు మామూలు వానికన్న హెచ్చు కాలం జీవించాయి. కాంప్లెక్సన్స్ మాంసకృత్తులతో చేరిన అదనపు లోహాలను తొలగించాయి, అవిధంగా బరువు తగ్గిన మాంసకృత్ మోలెక్యూలులు జీవ ద్రవ్య పరిణామంలో బాగా తోడ్పడ్డాయి.

"ఇవి ప్రాథమిక ఫలితాలు మాత్రమే అన్నారు. అకెడమీషియన్ లియొనోవ్" ఈబరువు చేటు లోహాలు ఏశరీర భాగాలలో చేరుతవో స్థిరీకరించుకోవాలి. ఆ సమస్య పూర్తిగా పరిష్కరించబడినప్పుడు ఉన్నత తరగతి జీవాలమీద పరిశోధనలకు పూనుకోగలుగుతాం."

ఈలోపున, శరీరంలో లోహాలు పేరుకోకుండా చెయ్యడానికి శాస్త్రవేత్తలు ఆహారపు శేషన్లు గురించీ, శరీరంలో లోహాల ప్రవేశాన్ని పరిమితం చేయడం గురించీ పరిశోధనలు జరుపుతున్నారు.

కొత్తూరు గ్రామంలో హరిజన దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

కొడంగల్, జనవరి 3

కొడంగల్ పంచాయతీసమితి అధ్యక్షురాన కొత్తూరు గ్రామంలో హరిజన దినోత్సవము ఇటీవల జరిగింది.

పంచాయతీసమితి సిబ్బంది హరిజనవాడను పరిశుభ్రపరిచి, గృహాలంకరణ శిశు ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ముఖ్యసేవిక శ్రీమతి ఎస్. రాజమణి, శ్రీ కె. రాంచంద్రారెడ్డి, శ్రీమోహన్‌రెడ్డి వివిధ పోటీలను నిర్వహించారు.

ఈ సందర్భంగా హరిజనవాడలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశానికి సర్పంచ్ శ్రీ ఎమ్. ముకుందరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఏ. భీమయ్య, తుల్జారెడ్డి, కె. రాంరెడ్డి, ఎమ్. ఏ. సత్తార్, శ్రీమతి రాజమణి మొదలైనవారు హరిజన సంక్షేమం, వ్యవసాయం, విద్యాఆరోగ్య విషయాలనుగూర్చి ప్రసంగించారు.

బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ టి. ఇ. అబ్రాహం విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

శ్రీముకుందరెడ్డి హరిజనుల నుద్దేశించి ప్రసంగిస్తూ బ్లాక్ సిబ్బంది సలహాలు పాటించి సాంఘికంగా, ఆర్థికంగా ముందుకు రావాలనీ, బాల బాలికలను బడికి పంపవలసిందనీ ఉద్బోధించారు.

శ్రీ కె. రాంచంద్రారెడ్డి వందన సమర్పణ చేశారు.

గ్రామ సర్పంచ్ ఇంట్లో నగల దొంగతనం

[ఆంధ్రభూమి విలేకరి]

మహబూబ్‌నగర్, జనవరి 3

కొల్లాపూర్ తాలూకా పెద్దకొత్తపల్లి గ్రామంలో గత బుధవారంరాత్రి సర్పంచ్ శ్రీ ఆర్. వెంకటరెడ్డి ఇంట్లో 12 వేల రూ వందల రూపాయల విలువచేసే వెండి, బంగారునగల దొంగతనం జరిగిందనీ, పోలీసువారి దర్యాప్తులో ఇంతవరకు దొంగిలించిన నగల ఆచూకీ తెలియలేదనీ మహబూబ్‌నగర్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. కె. రాజారావు పత్రికా విలేకరులకు తెలియచేసారు.

సిద్దవటం ఆస్పత్రి అభివృద్ధికై విజ్ఞప్తి

సిద్దవటం, జనవరి 3

సిద్దవటం తాలూకా యువజన కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సభ్య సమావేశము శ్రీ ఎస్. సి. మునిరెడ్డి, తాలూకా యువజన కాంగ్రెస్ కన్వీనరు అధ్యక్షతన నిన్నటి దినము సిద్దవటంలో జరిగినది.

సభాధ్యక్షుడు శ్రీ మునిరెడ్డి తాలూకా ఆసుపత్రిని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత గురించి తీర్మానాన్ని ప్రవేశపెడ్తూ ఈ తాలూకా సిద్దవటం టౌనునుండి ఎటు వెళ్లినా దాదాపు 20 మైళ్ల దూరము కలిగి, చాలవెనుకబడిన ప్రాంతముగాయుంటున్నదనీ, ఆర్థికంగా ప్రజలు యిబ్బందుల నెదుర్కొంటూ వైద్య సదుపాయముల నిమిత్తము కడప పట్టణమునకు పోవలసి వస్తున్నదని, 1904వ సంవత్సరములో తాలూకా ఆసుపత్రి ప్రారంభింపబడి, వైద్య సదుపాయములేక, రోగులకు కావలసిన వడకలు కనీసము రెండు కూడ లేక యుండుటను ప్రభుత్వము గమనించాలని, ఈతాలూకా అభివృద్ధినిఅన్నివిధాల ప్రభుత్వముఅలక్ష్యముచేయడాన్ని సహించలేలేదని, యిప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము తాలూకా ఆసుపత్రిలో తగిన వసతి సౌకర్యముల పెంచాలని, వైద్య సదుపాయములను అభివృద్ధి పరచాలని, దాదాపు 50 వేల జనాభాకలిగిన ఈ తాలూకా వజలకు కనీసము 50 పడకలను ఈఆసుపతిలో ఏర్పాటు చేయడమెంతైనా అవసరమని, తాలూకా ఆసుపత్రి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వము సత్వర చర్యలు గైకొనాలని ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

తాలూకా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బి. గోపాలస్వామి మరొక తీర్మానాన్ని ప్రవేశపెట్టా సిద్దవటం మీదుగా నెల్లూరు, ఐదేలు ప్రాంతములకు పోవు రహదారి రద్దీ ఎక్కువైనదని, వర్షాకాలములో సిద్దవటం వద్ద కట్టిన వంతెన ఎత్తుగా కట్టనందున దాదాపు పది, పదిహేను రోజులు నైతము నీరు వంతెనపై పారుట వలన రాకపోకలు స్తంభించిపోవడము తాలూకా వ్యాపారములే గాక కడప ప్రభుత్వ ఆసుపత్రి వగైరాలకు ప్రజలు పోవాలంటే పెక్కుసార్లు పోవడానికి వీలులేక కష్టపడుచున్నారని, ఈ తాలూకా ప్రజలు కడప రావాలంటే యీ రహదారితప్ప వేరేగత్యంతరం లేదని, రహదారి సౌకర్యమును కలుగజేయుటకు ప్రభుత్వము వెంటనే పరిశీలనజరిపి, ఇప్పుడున్న వంతెనవత్తున ఇంకా రోడ్డుగులు పెంచుటకు కృషిచేయాలని, యిది చాల అవసరమని ప్రభుత్వమును కోరిరి.

తాలూకా యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎల్. మల్లేశ్వరరెడ్డి ప్రసంగిస్తూ, కడప ఆకాశవాణి కేంద్రమును సర్వసంపూర్ణ ప్రసారకేంద్రముగా నాల్గవ ప్రణాళికాకాలములో చేయవలులేదని ప్రభుత్వము ప్రకటించడంవల్ల నిరసన తెలియజేసారు. రాయలసీమజిల్లాలలోనేగాక రాష్ట్ర జనాభాకుమించిన తెలుగుమాట్లాడే ప్రజలు మద్రాసు, ఒరిస్సా, మైసూరులలో గలరనీ ఈ తెలుగు ప్రజలకు కడపకేంద్రం చాలా ఉపయోగకారిగా ఉంటుంనని అన్నారు.

గణపవరంలో పారిశ్రామిక పదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జనవరి 3

గణపవరం పంచాయితీ సమితి ఆధ్వర్యాన వ్యవసాయ పారిశ్రామిక, పశుప్రదర్శన నేటి నుండి 5వ తేదీ వరకు గణపవరం జిల్లాపరిషత్ హైస్కూలు ఆవరణలో జరుగుతుంది.

నగరంలో బస్సుల సంఖ్య పెంచడానికి చర్యలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3

జంటనగరాలలో బస్సులలో రద్దీతగ్గించడానికై అదనంగా బస్సులునడపడానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ శ్రీ కె. వి. నూర్యనారాయణచెప్పారు.

జిల్లాలనుండి వచ్చిన బస్సులను నగరంలో నడుపవలచుకున్నట్టు ఆయననేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు

నగరంలో నడిపిస్తున్న పాతబస్సులను గురించిన ప్రశ్నకు శ్రీ నూర్యనారాయణ సమాధానమిస్తూ, ఈ ఏడాది 390 పాత బస్సులను తొలగించి ఈబస్సులస్థానంలో కొత్తబస్సులను ప్రవేశపెట్టదలచినప్పటికి 250 బస్సులు మాత్రమే లభించినవనీ, చేసిన్‌లకొరతవల్ల ఎక్కువ బస్సులను ప్రవేశపెట్టలేక పోతున్నామనీ ఆయన చెప్పారు.

ఆర్. టి. సి. కి రుణం లభించడంలేదని అయితే పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు 50 లక్షలు రుణం ఇవ్వడానికి సమ్మతించినదనీ ఆయన చెప్పారు.

ఆర్. టి. సి. సిబ్బందికి 45 లక్షలు తాత్కాలిక సహాయంపంచిన తరువాత కూడా ఇంకా యాభైలక్షలాభంవచ్చినదని ఆయన చెప్పారు.

జిల్లాలనుండి వచ్చిన బస్సులను నగరంలో నడుపవలచుకున్నట్టు ఆయననేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు

నగరంలో నడిపిస్తున్న పాతబస్సులను గురించిన ప్రశ్నకు శ్రీ నూర్యనారాయణ సమాధానమిస్తూ, ఈ ఏడాది 390 పాత బస్సులను తొలగించి ఈబస్సులస్థానంలో కొత్తబస్సులను ప్రవేశపెట్టదలచినప్పటికి 250 బస్సులు మాత్రమే లభించినవనీ, చేసిన్‌లకొరతవల్ల ఎక్కువ బస్సులను

'ఆరుబయలు రంగస్థలం' నిర్మాణ సహాయార్థం 'రక్తకన్నీరు' ప్రదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

నూర్యాపేట, జనవరి 3.

నూర్యాపేటలో "ఆరుబయలు రంగస్థలం" నిర్మాణ సహాయార్థం ప్రఖ్యాత సినిమానటుడు శ్రీ సి. నాగభూషణంపార్టీ రక్తకన్నీరు నాటకాన్ని రేపు ప్రదర్శిస్తారు.

ఈ నాటక ప్రదర్శనవల్ల వచ్చిన ఆదాయాన్ని రంగస్థల నిర్మాణానికి వెచ్చించనున్నట్టు రంగస్థల కమిటీ అధ్యక్షుడు జిల్లా కలెక్టర్ శ్రీ ఓబయ్య తెలిపారు.

దొమ్మాట గ్రామంలో విద్యుత్ సరఫరాకు ప్రారంభోత్సవం

మెదక్, జనవరి 3

దుబ్బాక పంచాయతీ సమితికి చెందిన దొమ్మాట గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పి. నర్సింహారెడ్డి గత నెల 28 వ తేదీన ప్రారంభోత్సవంచేసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి సిద్ధిపేట గ్రామంలోని రెవెన్యూ అధికారి శ్రీ శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు.

గ్రామంలో రోడ్లు అభివృద్ధి చేయాలనీ పిల్లకాలువకు, మరమ్మతులు చేయాలనీ గ్రామ పంచాయతీ పక్షాన జిల్లా పరిషత్ చైర్మన్‌కు సమర్పించిన వినతిపత్రాలో సర్పంచ్ శ్రీ ఎస్. రంగారెడ్డి విజ్ఞప్తి చేసారు.

పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ గోపాలరావు, బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ రామానుజాచారి, శ్రీ రామారావు, శ్రీ గంగారెడ్డి మొదలైన వారు మాట్లాడుతూ గ్రామంలోగల పిల్లకాలువకు మరమ్మతులు, గ్రామానికి కలిపేరోడ్డు సౌకర్యం కలుగచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ కు విజ్ఞప్తి చేసారు.

జిల్లాలోని మొత్తం 12వేల గ్రామాలకు వైగా విద్యుచ్ఛక్తిసరఫరా చేయవలసిఉన్నదనీ, ఇప్పటివరకు 207 గ్రామాలకు మాత్రమే విద్యుత్‌సరఫరాచేయడం జరిగిందని జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీపి.నర్సింహారెడ్డి తెలియచేసారు. గ్రామంలోని పిల్లకాలువకు త్వరలో మరమ్మతులు ఏర్పాట్లు చేయడానికై ఆయన హామీ ఇచ్చారు.

స్థాయీసంఘాలలో గ్రామ పంచాయతీ సమితి అధ్యక్షుడు, శ్రీ రామారావు సభ్యులుగా ఉన్నందు నవారు గ్రామంలో రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభంచేయడానికై శ్రద్ధతీసుకోవాలని శ్రీ నర్సింహారెడ్డి అన్నారు.

గ్రామసర్పంచ్ శ్రీ రంగారెడ్డి వందన సమర్పణ చేసారు.

ఆ తర్వాత సినిమా ప్రదర్శన ఏర్పాటు చేసారు.

వేములవాడలో శ్రీ గంగాభవాని దేవాలయ అభివృద్ధి

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ జనవరి 3

వేములవాడ శ్రీ గంగాభవాని దేవాలయ కమిటి సమావేశం ఇటీవల జరిగింది. దేవాలయ అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలను గూర్చి సమావేశంలో చర్చించారు.

ఈ దేవాలయం వేములవాడ మూలవాగు మధ్యలో 80 వేల రూపాయల వ్యయంతో 1969వ సంవత్సరంలో నిర్మించారు.

గంగపుత్ర సంఘం వారి విరాళాలతో నిర్మించిన ఈ దేవాలయం వాగు మధ్యలో అత్యంత ఆకర్షణీయంగా ఉన్నది.

ఏలూరులో సంతాన నిరోధ వారోత్సవాలు

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జనవరి 3

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్లు నిన్న సంతాన నిరోధ వారోత్సవ సమావేశాన్ని ప్రారంభించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఉమాపతి ఈ సందర్భంలో మాట్లాడుతూ లామరతంపరగా పెరుగుతూన్న సంతానాన్ని నిరోధించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. శ్రీ యుతులు చెన్నారావుంద్రరావు, శంకర శ్రీరామారావు, కల్లి రాజారావు, శాసనసభ్యుడు శ్రీ మాలే వెంకటనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ అల్లూరి బాబీ నీడు ప్రభృతులు మాట్లాడుతూ సంతాన నిరోధ వారోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు.

అంతకుముందు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. నరసింహం స్వాగతోపన్యాసంలో ఈ జిల్లాలో యాభైవేల ఆపరేషన్లు నిర్వహించి రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందిందనీ, ముందు ముందు ఇంకా దిగ్విజయంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఈ స్థానాన్ని నిలుపుకోగలదనే ఆశాభావాన్ని వెల్లడించారు.

23 మంది మార్క్సిస్టులను హత్యచేసినట్టు పార్టీ నాయకుని ఆరోపణ

కలకత్తా, జనవరి 3 (పి.టి.ఐ)

ఈ సంవత్సరం వంటల కోతల సమయంలో మార్క్సిస్టుపార్టీకి చెందిన కిసాన్ సభ కార్యకర్తలు, రైతులను 23 మందిని పోలీసులు, జోతేదార్ల మనుషులు, చంపారని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా ఆరోపించారు.

పోలీసులు, రోతేదార్ల దాడులకు తట్టుకొని నాలుగులక్షలఎకరాల 'పట్టా'భూములలో వంటకోతలు పూర్తిచేసారని విలేకరులతో మాట్లాడుతూ శ్రీ గుప్తా అన్నారు.

ఈ సందర్భంగా 800సార్లు జరిగిన సంఘర్షణలో మార్క్సిస్టుకార్యకర్తలుఎవరినైనా చంపారా అని ప్రశ్నించగా, మావైపు దాడిచేసిన సందర్భాలలో ఎవరైనా మృతి చెంది ఉండవచ్చునని ఆ విషయంగురించి తెలియదని ఈ సమావేశంలో పాల్గొన్న జ్యోతిబాసు సమాధానం చెప్పారు.

శ్రీకళానికేతన్ నూతనకార్యవర్గం

హైదరాబాద్, జనవర

క్రీడాభూమి

దిలీప్‌ట్రోఫీ సెమీ ఫైనల్స్:

దక్షిణ మండలం జట్టుకు విజయావకాశాలు

బొంబాయి, జనవరి 3 (పి.టి.ఐ, యు.ఎన్.ఐ)

దక్షిణమండలం పశ్చిమ మండలం జట్టు మధ్య ఇక్కడ జరుగుతున్న దిలీప్‌ట్రోఫీ క్రికెట్ సెమీఫైనల్స్ పోటీలో పశ్చిమ మండలం జట్టుకిష్టపరిస్థితి నెదుర్కొంటున్నది.

నేడు విజేతలైన పశ్చిమ మండలం జట్టు నేటి సాయంత్రం ఆట ఆపుచేసే సమయానికి తన మొదటి ఇన్నింగ్స్‌లో ఆరువికెట్ల నష్టానికి 107 పరుగులు మాత్రమే చేసింది.

అంతకుముందు దక్షిణ మండలం జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 371 పరుగులు చేసి ఆలౌట్ అయింది.

నేటి ఆటలో పశ్చిమ మండలం బౌలర్లు బాగానే తడబాటుకులోనై పోయి ది. అబిద్ అలీ, గోవిందరాజ్ అద్భుతంగా బేట్‌చేసి తమ జట్టుకు విజయావకాశాలు కల్పించారు.

దక్షిణ మండలం బ్యాట్స్‌మన్ నేడు పట్టుదలతో ఆడి నిన్న ఆరువికెట్లకు 246 పరుగులవద్ద ఉన్న స్కోరును 371 వరకు పెంచారు.

జయంతిలాల్, వెంకటరాఘవన్, కృష్ణమూర్తి, గోవిందరాజ్, కుమార్ అందరూ కూడ బాధ్యతతో ఆడడంవల్లనే ఇది సాధ్యమైంది.

ముఖ్యంగా కృష్ణమూర్తి పశ్చిమ మండలం బౌలర్లనులక్ష్యపెట్టక 091నిముషాలలో 53 పరుగులు సాధించాడు. గోవిందరాజ్ 44 నిముషాలలో 21 పరుగులు చేసాడు.

పశ్చిమ మండలం ఫీల్డింగ్ లోపాలు కూడా దక్షిణ మండలానికి స్కోరు పెంచుకునేందుకు అవకాశాలనిచ్చాయి.

లంచ్ విరామ సమయానికి 40 నిముషాల అనంతరం దక్షిణ మండలంఆలౌట్ అయింది

మధుగుప్తే, ఎన్. ఎం. మెహతా పశ్చిమ మండలం బ్యాటింగ్ ప్రారంభించారు. మధుగుప్తే గోవిందరాజ్ మొదటి ఓవర్‌లో రెండు బౌండరీలు చేసినప్పటికీ తరువాత అబిద్ అలీ బౌలింగ్‌లో వెంటనే అవుటయ్యాడు.

అతని తరువాత వచ్చిన మన్‌కడ్ ఎక్కువ సేపు నిలవలేదు. ఒక్క పరుగు మాత్రమే చేసి గోవిందరాజ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

ఆ తరువాత మెహతా అబిద్‌అలీ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

నర్దేశాయ్, బోర్డే పశ్చిమ మండలం జట్టును కష్ట పరిస్థితి నుండి కాపాడేందుకు విశ్వప్రయత్నం చేసాడు. కాని వారి యత్నాలు ఫలించలేదు. బోర్డే 41 పరుగులు, నర్దేశాయ్ 22 పరుగులు చేసి అవుటయ్యారు.

సోల్కర్ 14 పరుగులు చేసాడు. ఆట ముగిసే సమయానికి కనిత్‌కర్ 20 పరుగులు చేసి అవుట్ కాలేదు.

పశ్చిమ మండలం జట్టు ఫాలోఆన్ తప్పించు కోవాలంటే ఇంకా 122 పరుగులు చేయాలి.

స్కోరు వివరాలు:

దక్షిణమండల మొదటి ఇన్నింగ్స్:

జయంతిలాల్ సి. మెహతా బి. విఠల్ జోషి 134, అబ్బాస్ అలీబేగ్ బి. హతియ 4, బెల్లియప్ప సి. నర్దేశాయ్ బి. మన్‌కడ్ 62, పటౌడీనవాబ్ ఎల్.బి.డబ్ల్యు. హతియ 19, జయసింహ ఎల్.బి.డబ్ల్యు. హతియ 9, అబిద్‌అలీ స్టంప్‌డ్ కనిత్‌కర్ బి. విఠల్ జోషి 8, వెంకట రాఘవన్ బి, సోల్కర్ 23, కృష్ణమూర్తి సి. పటేల్ బి. సోల్కర్ 53. గోవిందరాజ్ సి సోల్కర్ బి. మన్‌కడ్ 21, కుమార్ నాటౌట్ 10, ఎక్స్‌ట్రాలు 14 ; మొత్తం 371 పరుగులు.

వికెట్ల పతనం : 1-13, 2-162, 3-188, 4-212, 5-229, 6-240, 7-278, 8-293, 9-336.

బౌలింగ్:

హతియ:	86–6–117–3
పటేల్:	18–1–54–1
సోల్కర్:	24.1–10–34–2
ఉదయ్‌జోషి:	24–18–25–0
విఠల్‌జోషి:	30–8–90–3
మన్‌కడ్:	8–1–28–2
మెహతా:	4–1–9–0

పశ్చిమ మండలం మొదటి ఇన్నింగ్స్:

ఎం.ఎస్. గుప్త ఎల్.బి.డబ్ల్యు అబిద్ అలీ 8, ఎస్. ఎం. మెహతా ఎల్. బి. డబ్ల్యు 1, మన్‌కడ్ సి. అబిద్‌అలీ బి. గోవిందరాజ్ 1, బోర్డే సి. అబిద్‌అలీ బి. గోవిందరాజ్ 41, నర్దేశాయ్ సి. వెంకటరాఘవన్ బి.ఆబిద్ అలీ 22, సోల్కర్ సి. విశ్వనాథ్, బి. అబిద్ అలీ 14, కనిత్‌కర్ నాటౌట్ 20. ఎక్స్‌ట్రాలు 0. మొత్తం ఆరు వికెట్లకు 107 పరుగులు.

వికెట్ల పతనం: 1–9,2–10, 3–10 4–51, 5–69, 6–107.

బౌలింగ్:

గోవిందరాజ్	11.3-45-2
అబిద్‌అలీ	16-5-45-4
వి. వి. కుమార్	9-5-12-0
వెంకటరాఘవన్	3-0-15-0

తూర్పు మండలం ఫైనల్స్ చేరిక

కలకత్తా, జనవరి 3 (పి.టి.ఐ)

దిలీప్‌ట్రోఫీ క్రికెట్ రెండవ సెమీఫైనల్సులో తూర్పు మండలం జట్టు నేడు పశ్చిమ మండలాన్ని మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యతతో ఓడించి ఫైనల్స్ చేరుకుంది.

తూర్పు మండలం ఈ పోటీలలో ఫైనల్స్ చేరుకోవడం ఇదే ప్రథమం.

స్కోరు వివరాలు:

తూర్పు మండలం మొదటి ఇన్నింగ్స్ 318 పరుగులు. రెండవ ఇన్నింగ్స్ రెండు వికెట్ల నష్టానికి 119 పరుగులుచేసి డిక్లేర్.

ఉత్తరమండలం: మొదటి ఇన్నింగ్స్ 257, రెండవ ఇన్నింగ్స్‌లో ఆట ఆపుచేసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 121 పరుగులు.

ప్రపంచ హాకీ పోటీలకు భారత జట్టు

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ ఆధ్వర్యాన లాహోర్‌లో ఫిబ్రవరి 11 నుండి 20 వరకు జరిగే ప్రపంచ హాకీ పోటీలలో భారత జట్టు పాల్గొంటుంది. ఈ జట్టులో 18 మంది ఆటగాళ్లు ఉంటారు.

1972లో మ్యూనిచ్‌లో జరిగే ఒలంపిక్స్ పోటీలలో పాల్గొనే భారత జట్టుకు బాగా అనుభవం ఉండేందుకు వీలుగా మన జట్టును ప్రపంచ హాకీ పోటీలకు పంపాలని భారత హాకీ ఫెడరేషన్ కార్యవర్గం నేడు నిర్ణయించినది.

జనవరి11 నుండి భారతజట్టుకు ఎంపిక చేయదగిన30మందిఆటగాళ్లకుపాటియాలా లేక జలంధర్‌లో మూడు వారాలపాటు శిక్షణ ఇస్తారు.

జట్టు కెప్టెన్‌గా బల్బీర్‌సింగ్‌ను, మేనేజరుగా ఉద్దంసింగ్‌ను తిరిగి ఎంపిక చేసారు.

సాల్‌గోంకర్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జట్ల మధ్య సోటీ 'డ్రా'

బొంబాయి, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఇక్కడ జరుగుతున్న రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ పోటీలో క్వార్టర్ ఫైనల్స్‌లో సరిహద్దు భద్రతా దళం జట్టు (బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్) సాల్ గోంకర్‌జట్ల మధ్య పోటీ "డ్రా" అయింది. ఉభయ జట్లు చెరో గోలు చేసాయి.

డురాండ్ కప్ పోటీలలో మఫత్‌లాల్ జట్టు గెలుపు

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

డురాండ్‌కప్ ఫుట్‌బాల్‌పోటీల రెండవ రౌండ్‌లో బొంబాయికిచెందిన మఫత్‌లాల్ గ్రూప్‌మిల్స్ ఇండియన్ నేవల్స్ జట్టుపై 6-0 గోలుల తేడాతో విజయం సాధించింది.

ఆట విరామ సమయానికి మఫత్‌లాల్ జట్టు 3-0 గోలుల తేడాతో ఆధిక్యతలో ఉన్నది.

అంతర్ రైల్వే సైక్లింగ్ పోటీలకు దక్షిణమధ్య రైల్వేజట్టు

సికిందరాబాద్, జనవరి 3

చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్ ఆధ్వర్యాన చిత్తరంజన్‌లో ఈ నెల 8 నుండి 10 వరకు జరిగే అంతర్‌రైల్వే సైక్లింగ్‌ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే దక్షిణ మధ్య రైల్వే జట్టుకు శ్రీ ఆర్. సదానంద్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు.

జట్టులోని ఇతర సభ్యుల పేర్లివి: శ్రీయుతులు బి. లక్ష్మణ్‌రాజ్, ఎ. జగన్నాథం, వి. కృష్ణ, టి. ఎస్. ఎ. పద్మారావు, కె. నుజాష్, మహమ్మద్ రహమత్‌అలీ, డి. జగన్నాథ్, మన్నాసింగ్, మహమ్మద్ యూసఫ్

టేబుల్ టెన్నిస్ రెండవ టెస్ట్‌లో ఇండియా పై జపాన్ విజయం

గౌహతి, జనవరి 3 (పి.టి.ఐ)

భారత-జపాన్ జట్లమధ్య జరిగిన రెండవ టేబుల్ టెన్నిస్ టెస్ట్ పోటీని జపాన్ జట్టు 5-1 గేముల తేడాతో గెల్చుకున్నది.

జపాన్ ఆటగాళ్ళ స్పిన్ సర్వీసులు, ధాటిముందు భారత జట్టు నిలువజాలక పోయింది.

ఈ రెండు జట్లమధ్య మూడవ టెస్ట్ త్రివేంద్రంలో ఈనెల 9న జరుగుతుంది.

జోషిమఠ్‌కు వెళ్ళేందుకు రహదారి సౌకర్యాల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, జనవరి 3

గత సంవత్సరం జూలై నెలలో అలకనందకు వరదలు సంభవించిన తర్వాత జోషిమఠ్, విష్ణుకోటేం మధ్య మొదటి సారిగా వాహనాలు నిన్న నడిచాయి. బెల్‌కూచి ప్రాంతాన్ని తప్పించి ఈ రెండు ప్రదేశాల మధ్య 13 కిలోమీటర్ల పొడవు గల మళ్ళింపు మార్గం వేయటంతో ఇది సాధ్యపడింది. భారీ వర్షాలూ, ఉప్పెనలూ మొదలైన అవాంతరాలురాకుండా ఉంటేనే ఈ రహదారి సక్రమంగా పనిచేయగలదనీ ఈ ప్రాంతంలో వంతెనల నిర్మాణం ఇంకా పూర్తికావలసి ఉన్నదనీ సరిహద్దు ప్రాంత రహదార్ల నిర్మాణ సంస్థ డైరెక్టర్ జనరల్‌కు అందిన సమాచారం వలన తెలుస్తున్నది.

తంతి తపాలా శాఖ మూడవ తరగతి సిబ్బంది సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, జనవరి 3

కరీంనగర్ జిల్లా తంతి తపాలా శాఖ మూడవతరగతి సిబ్బంది సంఘం కార్యవర్గానికి ఇటీవల ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు: భీమదేవరపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎమ్. కిష్టయ్య ఎల్. నారాయణరెడ్డి, జి. వెంకటేశ్వర్, కె. శంకరయ్య, వి. అంజయ్య; కార్యదర్శి: టి. రంగయ్య, సహాయకార్యదర్శులు శ్రీయుతులు యూసుఫ్‌దీన్, బి. రాములు, ఎ. బక్కయ్య; కోశాధికారి: శ్రీ సి భద్రయ్య, సహాయకోశాధికారి:శ్రీ అహ్మద్ పాషా, ఆర్గనైజింగ్ కార్యదర్శులు; శ్రీ కె. భగవాన్‌రెడ్డి, శ్రీ డి.ఎస్.ఆర్. శర్మ. మరి 18 మంది సభ్యులు.

ఎన్నికల సమయంలో అధికార దుర్వినియోగం నిరోధానికై యత్నం

రాష్ట్రపతిని అభ్యర్థించడానికి నాలుగు ప్రతిపక్షాల నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

లోక్‌సభకు జరుగనున్న అర్ధాంతర ఎన్నికలలో తమ పార్టీకి అనుకూలంగా ప్రభుత్వ వ్యవస్థను ప్రధాని వినియోగించుకొనకుండా చేయమని రాష్ట్రపతి వి. వి. గిరిని ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘం, స్వతంత్ర, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు రేపు కోరనున్నారు.

నేడు ఈ పార్టీల నాయకులు సమావేశమై రేపు ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను కలుసుకొని ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పాక్షికంగా జరుపవలసినదిగా అభ్యర్థించడానికి నిర్ణయించుకున్నారు. ఈ రోజు సమావేశంలో పాల్గొనినవారు ఎన్. ఎన్. మిశ్రా, రాజ్‌నారాయణ్, మహావీర్ త్యాగి, పీతాంబర్‌దాస్, ఎల్. కె. అడ్వాణీ, రామ్‌సేవక్ యాదవ్, రబిరాయ్, దయాభాయిపటేల్, ఎస్. డి. మిశ్రా, సమావేశానంతరం పత్రికా విలేకరులతో వీరు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్‌కు తోడ్పడే విధంగా ప్రధాని ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకున్నారని అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వ విమానాలు హెలికాప్టర్లను మంత్రులు ఉపమంత్రులు వాడుకొనడానికి వీలుగా ప్రభుత్వం కొత్త నిబంధనలను ప్రవేశపెట్టిందని ప్రతిపక్షాల నాయకులు మరొక ఆరోపణను చేశారు.ఇప్పటివరకు ఈసౌకర్యం ప్రధానికి హోంమంత్రికి, రక్షణ మంత్రికి ఉండేది. మంత్రులు విమానాలు వాడుకొనడాన్నైనా నిరోధించాలి లేక గుర్తింపు పొందిన అన్ని జాతీయ రాజకీయ పక్షాలకైనా ఈసౌకర్యాన్ని ఇవ్వాలని రాష్ట్రపతిని ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను వీరు కోరనున్నారు. ప్రభుత్వ విమానాలు ఇతర సౌకర్యాలను ప్రధాని, ఇతర మంత్రులు ఉపయోగించుకొనకుండా చేయాలనికూడా వీరు కోరనున్నారు. ప్రభుత్వం పంపిణీలలో ఉండే అర్థిక సంస్థలను అధికార పక్షంవారు కాకుండా చూడవలసనికూడా ప్రతిపక్షాల ప్రతినిధులు రాష్ట్రపతిని కోరదలచారు.

రక్షణశాఖ ఆర్థిక సలహాదారుగా డి.ఎస్.నక్రానియామకం

న్యూఢిల్లీ, జనవరి 3

రక్షణ మంత్రిత్వశాఖ తాలూకు జమా ఖర్చుల విషయాల కంట్రోలర్ జనరల్ శ్రీ డి. ఎస్. నక్రాను, ఆశాఖ ఆర్థికవ్యవహారాల నూతన సలహాదారుగా పదవీ విరమణ చేసిన శ్రీ వి. ఎస్. నుకుల్ స్థానేప్రభుత్వం నియమించింది. శ్రీనుకుల్ గౌరవార్థం, రక్షణ మంత్రిత్వశాఖ ఉద్యోగులు, ఆర్థిక మంత్రిత్వశాఖ రక్షణ విభాగంలోని ఉద్యోగులు నిన్న సాయంత్రం విడ్కోలు విందు ఏర్పాటు చేశారు.

టాంజానియాలో భారత నూతన హైకమీషనర్

అధికార నియామక పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 3

టాంజనియాలో భారత నూతన హైకమిషనర్‌గా నియమితులయిన శ్రీ జగత్ సింగ్ మెహతా గత 30వ తేదీన తమ అధికార నియామక పత్రాలను దార్ ఎస్‌సలామ్ లోని ప్రభుత్వ భవనంలో టాంజనియా అధ్యక్షులు శ్రీ జూలియస్ కె. నైదేరీకి అందచేశారు.

నేడు నాథ్‌పాయ్ ఢిల్లీ ప్రయాణం

బొంబాయి, జనవరి 3 (పి.టి.ఐ)

వకర్‌వాడిలో జరిగిన పి. ఎస్. పి. జాతీయ మహాసభలో పాల్గొనడానికివెళ్ళి జబ్బుపడిన నాథ్‌పాయ్‌ఆరోగ్యంప్రస్తుతం బాగానే ఉన్నది. ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. నిన్న బొంబాయికి విచ్చేసిన నాథ్‌పాయ్‌ని డాక్టర్ పరీక్షించారు. రేపు నాథ్‌పాయ్‌ఢిల్లీ వెళ్లుతున్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ యువజన విభాగం అడ్‌హాక్ కమిటీ

హైదరాబాద్, జనవరి 3 (ఎ. ఎస్. ఎస్)

తెలంగాణా యువజన కాంగ్రెస్ (ప్రతిపక్ష కాంగ్రెస్) సమావేశం నిన్న బషీర్‌బాగ్‌లోని ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది.

ఈ క్రింది వారితో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మనోహరరెడ్డి, కార్యదర్శులు శ్రీయుతులు సి.హెచ్. నాగేశ్వరరావు, కె. భాస్కరరావు, ఆర్. ఎ. అబ్బయ్య.

సభ్యులుగా శ్రీయుతులు దామోదరరెడ్డి, కె. ప్రభాకర్, జి. రామప్రసాద్, రామ్‌రెడ్డి, మోహన్ తక్‌మల్‌కర్, కె. జగదీశ్ రాజారెడ్డి, రమాపతిరావు, రామానందరెడ్డి, జగన్‌మోహన్‌రావు ఎన్నికయ్యారు.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి (ప్రతిపక్ష కాంగ్రెస్) కన్వీనర్ శ్రీ గోగినేని సూర్యనారాయణ, ఆంధ్ర కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య సమావేశంలో ప్రసంగించారు.

దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పతనమవుతున్న పరిస్థితులను వారు వివరించారు.

ప్రస్తుత సమాజానికి యువతరం వెన్నెముక అనీ, యువకులు గనుక తమ బాధ్యతలు విస్మరిస్తే వారు ఎంతో నష్టపోవలసి వస్తుందని, చివరకు వారు తమ స్వాతంత్ర్యాన్నే కోల్పోతారని శ్రీ మనోహరరెడ్డి తన ప్రసంగంలో హెచ్చరించారు

సహకారబియ్యంమిల్లులు సక్రమంగా పని చేయడం లేదని వెల్లడి

నర్సంపేట, జనవరి 3

రాష్ట్రంలోని సహకార బియ్యం మిల్లులు సక్రమంగా పని చేయడంలేదని హోమ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఈపూరి వెంకటరామ్‌రెడ్డి అన్నారు.

చెన్నారావుపేటలో గ్రామీణ పరపతి సంఘం అధ్వర్యంలో నెలకొల్పిన సహకార బియ్యం మిల్లుకు ఇటీవల ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

రైతులు నేరుగా బియ్యం విక్రయించడంవల్ల ధాన్యం అనుబంధ ఉత్పత్తులను కూడా రైతే వినియోగించుకునే అవకాశం ఉన్నదని ఆయన సూచించారు. ఈ విషయంలో జపాన్ ఏ విధంగా ముందంజ వేసిందో తాను స్వయంగా చూచాననికూడా ఆయన చెప్పారు.

సహకారరంగంలో 150 బియ్యం మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేసినదనీ అయితే వానిలో ఒకటో రెండో మిల్లులు మాత్రమే సక్రమంగా పనిచేస్తున్నవని ఆయన చెప్పారు

సహకారరంగంలో పేరుకున్న అవినీతి కారణంగా రాష్ట్రం మొత్తంమీద ఒకటో రెండో సంఘాలు తప్ప మిగతావి అంత లాభసాటిగా పనిచేయడం లేదని ఆయన అన్నారు.

సహకార సంఘాల నిర్వహణలో రాజకీయ జోక్యాలు ఉండరాదనీ, నీతి, నిజాయితీ, సేవాదృష్టితో ఇవి పనిచేయాలని ఆయన సూచించారు

జిల్లాలో 14 సమితులకు 9 లక్షల 90 వేల రూపాయలు ఐ ఎం. ఎస్. రుణాలు ప్రభుత్వం మంజూరు చేసినదనీ అయితే వీనిలో రెండు పంచాయతి సమితులు మాత్రమే 75 శాతం మేరకు రుణాలను తీసుకోగల అర్హతను కల్గి ఉన్నవనీ జిల్లా కలెక్టర్ శ్రీ కె ఆర్ వేణుగోపాల్ తెలిపారు.

రుణాలు తిరిగి చెల్లించని సహకార సంఘాలకు, రైతుకు, సహకార సంఘం సభ్యునికి తిరిగి రుణాలు ఇవ్వరనీ, ఈ విషయంలో ప్రభుత్వం చేయకలిగిందేమీ లేదని జిల్లా కలెక్టర్ అన్నారు.

782 సభ్యులలో 11 వేల 82 రూపాయల చొప్పున ఈ గామీణపరపతి సంఘం ప్రారంభమైనదనీ ప్రస్తుతం ఈ సంఘం లాభాదేవీలు 12లక్షలరూపాయలనీ అతిథులకు స్వాగతం పలుకుతూ సంఘం అధ్యక్షుడు శ్రీ ఏ. వెంకటేశ్వరరావు అన్నారు.

ఈసంఘంలో ఇప్పుడు 1475 మంది సభ్యులుగా ఉన్నారని ఆయన తెలిపారు.

అయిదాబాద్, చెన్నారావుపేట, మకుదుకుపురంలో గిడ్డంగుల నిర్మాణానికి ప్రభుత్వం సహాయం చేసినదనీ, ప్రస్తుత బియ్యంమిల్లుఏర్పాటుకుకూడా లక్షా55వేల రూపాయలు ప్రభుత్వం సహాయం చేసిన దని ఆయన తెలిపారు.

లోక్‌సభ ఎన్నికలలో 'బ్యాక్‌వార్డ్‌క్లాసెస్' మహాసభ పోటీ

కరీంనగర్ జనవరి 3 ఎ.ఎస్.ఎస్.)

లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలలో 'బ్యాక్‌వార్డ్‌క్లాసెస్' మహాసభ పోటీ చేస్తుందని మహాసభ అధ్యక్షుడు శ్రీ గోపర్తపీయాదవ్ ప్రకటించారు. ఎన్నికల్లో పోటీ చేసేది జనవరి 16 తరువాత నిర్ణయిస్తారని ఆయన తెలియజేసారు. మహాసభ కార్యవర్గం ఈ నెల 10న వేములవాడలో సమావేశమవుతుంది.

విజయవాడ రైల్వే స్టేషన్‌లో కొత్తగూడ్స్ షెడ్డుకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, జనవరి 3

రైలు వాగన్లనుండి సరుకులు దింపడానికి, వాగన్లకు సరుకులు ఎత్తడానికి అనుకూలంగా ఇక్కడి రైలు స్టేషన్‌లో విశాలమైన ఒక ప్రత్యేక షెడు నిర్మాణం అవసరమని దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎమ్. ఆర్. రెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

తారాపేటలోని గూడ్స్ షెడ్‌కు నిన్న ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటైన సభకు అధ్యక్షత వహించి ఆయన పైవిధంగా అన్నారు.

ఈ షెడ్డుకు దక్షిణమధ్య రైల్వేవిజయవాడ డివిజన్ సూపరింటెండెంటు శ్రీఆర్. శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు.

దక్షిణ మధ్య రైల్వేలో సికిందరాబాద్ తర్వాత విజయవాడ జంక్షనే చెప్పదనీ ఇది భారతదేశంలో ముఖ్యమైన రైల్వే జంక్షనని చీఫ్ ఇంజనీర్ శ్రీ జె.జె రావు అన్నారు

డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఎ. వి. శాస్త్రి అతిథులకు స్వాగతం చెప్పారు.

వ్యాపారస్తులకు సదుపాయాలు కల్గిస్తున్నందుకు రైల్వే అధికారులకు రైల్వే వినియోగదారుల కమిటి సభ్యుడు శ్రీ నుంచర్ కనకారావు కృతజ్ఞతలు తెలిపారు.

తాండూరు సహకార మార్కెటింగ్ సంఘం

తాండూరు, జనవరి 3

తాండూరు సహకార మార్కెటింగ్ సంఘం ఎన్నికలు గత బుధవారంనాడు జరిగాయి. ఈ క్రిందివారు కార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ గోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు: శ్రీయుతులు ఎమ్. చంద్రశేఖర్, ఎమ్. భాస్కయ్య, మల్కిరెడ్డి, లోయిని నర్సప్ప, మహబూబ్‌సాబ్, యు. రామప్ప, లతీఫ్ అలి.

15న ప్రత్యేకతెలంగాణా రాష్ట్ర ఆందోళన

ద్వితీయ వార్షికోత్సవం

పాఠశాలలు, కళాశాలలు బహిష్కరణకై పిలుపు

హైదరాబాద్, జనవరి 3 (యు.ఎన్.ఐ.)

ప్రత్యేక తెలంగాణా ఆందోళన రెండవ వార్షికోత్సవాన్ని విద్యార్థులు ఈనెల 15వ తేదీన జరుపుతారు.

విద్యార్థుల నాయకత్వంలో 1969 జనవరి 15వ తేదీన తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రి ప్రతిపత్తికై ఆందోళన ప్రారంభమైంది.

ఈసందర్భంగా కళాశాలల విద్యార్థుల నాయకుడు శ్రీ బి. పుల్లారెడ్డి ఒక ప్రకటన చేస్తూ పరీక్షలు జరుగనున్న తరుణంకాబట్టి విద్యార్థులు కళాశాలలకు హాజరుకావటం మానవద్దనీ, బహిరంగ సభను ఒకదానిని నిర్వహించటంలో మాత్రమే కార్యక్రమాలను పరిమితం చేయాలనీ కోరారు. హైస్కూలు విద్యార్థుల నాయకుడు శ్రీ జలీల్‌పాషా ఒక ప్రకటనచేస్తూ విద్యార్థులు జనవరి 15వ తేదీన పాఠశాలలనూ, కళాశాలలనూ బహిష్కరించి నల్ల బాడ్జీలు ధరించాలనీ విద్యార్థులను కోరారు.

భారత-నేపాల్ వాణిజ్య ఒప్పందం కుదరక పోవడానికి కారణాలు

న్యూఢిల్లీ జనవరి 3 [యు.ఎన్.ఐ]

పాకిస్తాన్‌తో రాధికాపూర్ మీదుగా వాణిజ్యాన్ని జరుపుకొనివ్వాలని నేపాల్ పట్టుబట్టడం, అక్రమ వ్యాపార నిరోధానికి తీసుకొనే చర్యల గురించి భారత ప్రభుత్వాన్ని విశ్వసించడానికి నేపాల్ వెనుకాడటంవల్ల ఉభయదేశాలు కొత్త వాణిజ్య రవాణా ఒప్పందాన్ని చేసుకొనలేక పోయాయని అభిజ్ఞవర్గాలు గూఢపడ్డాయి.

రాధికాపూర్ మీదుగా పాకిస్తాన్‌తో తనను వాణిజ్యం జరుపుకొన నివ్వాలని నేపాల్ పట్టుబట్టడంవల్ల ఈ సమస్య మరీ కిష్టమైనది.

1960లో నేపాల్ చేసుకున్న వాణిజ్య రవాణాఒప్పందంకంటాపరిమితి మగిసినా భారత ప్రభుత్వం పూర్వ సౌకర్యాలను యథాప్రకారంగా కొనసాగిస్తున్నది.

ప్రధాని ప్రతిపాదనల త్రోసివేయాలని విద్యార్థి నాయకుని విజ్ఞప్తి

సికింద్రాబాద్, జనవరి 3

ప్రధాని ఇందిరా గాంధీ ప్రతిపాదనలను త్రోసివేయకుండా వాటి పరిశీలనకై కమిటి వేసిన తెలంగాణా ప్రజాసమితి పైన రిని సికిందరాబాద్ విద్యార్థి కార్యాచరణ సమితి నేడు తీవ్రంగా విమర్శించినది.

ఒకవేళ ప్రధాని పతిపాదనలను ప్రజాసమితి అమోదించినట్టయితే విద్యార్థులు దానిని ప్రతిఘటిస్తారని కార్యాచరణసమితి అధ్యక్షుడు శ్రీ టి. పి. గౌరీశంకర్ హెచ్చరించారు.

తెలంగాణా ఆందోళన కాలంలోప్రధాని ఇందిరాగాంధీ సద్దుతుతోనే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కొన్ని మండలమందిని కాల్చి చంపివేయించిన విషయం శాంతిభద్రతల పేరుతో వేలు, లక్షలమంది ఉన్నాన్ని జైళ్లలోకి తోసిన సంగతి తెలంగాణా ప్రజలు, ముఖ్యంగా ప్రజాసమితి నాయకులు గుర్తు తెచ్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

తెలంగాణా ప్రజల కోర్కెలపట్ల ఏ మాత్రం గౌరవం కూడా చూపనటువంటి ప్రధానికి మనం మాత్రం ఎందుకు మద్దతు నివ్వాలని ఆయన ప్రశ్నించారు.

ప్రధాని ప్రతిపాదనలను త్రోసిపుచ్చకుండా వాటి పరిశీలనకై శ్రీయుతులు పి. వి. రాజు, నూకల రామచంద్రారెడ్డి వంటి సమైక్యతా వాదులతో ఒక ఉపసంఘాన్ని నియమించడం సదుద్దేశంతో చేసిన పని కాదని ఆయన విమర్శించారు.

తెలంగాణా ప్రజల పంచనకు పాల్పడుతున్న ప్రజాసమితి నాయకుల మాటానికి గురికావద్దని శ్రీ గౌరీశంకర్ విద్యార్థులను హెచ్చరించారు.

ప్రధాని ప్రతిపాదనలను నేపథ్యంగా త్రోసివుచ్చాలని ఆయన ప్రజాసమితిని అభ్యర్థించారు.

పాత హైదరాబాద్ 'విద్యార్థి సంఘటన' ఏర్పాటు

పాత హైదరాబాద్‌లోని విద్యార్థులు శ్రీ బి కిషన్‌లాల్ అధ్యక్షతన నేడిక్కడ సమావేశమై 'విద్యార్థి సంఘటన'ను ఏర్పాటు చేసారు.

ప్రజా సమితి స్థాపకుడు శ్రీ నంబపురి రఘువీర్‌రావు సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ పేరాలకు గురి అవుతున్న తెలంగాణా ఉద్యమాన్ని విద్యార్థులు కాపాడుకోవాలని ఉద్బోధించారు. శ్రీ జలీల్‌పాషా, కూడా మాట్లాడారు.

ప్రత్యేక తెలంగాణా సాధనకై సామూహిక ఉద్యమ నిర్వహణకై విద్యార్థి సంఘటన నిశ్చయించినది.

శ్రీయుతులు హృదయానాథ్ (అధ్యక్షుడు) బాలపోచయ్య (కార్యదర్శి)రాజేందర్‌సింగ్, వసంతరావ్ నందకిషోర్ పి.కుమార్, సభ్యులుగా ఎన్నికైనారు.

లోక్‌సభకు వరంగల్ నుండి తెలంగాణా విమోచన సమితి పోటీ

వరంగల్, జనవరి 3

ఇటీవలతెలంగాణా విమోచనసమితికార్యవర్గం ఇక్కడ సమావేశమై వరంగల్ నియోజకవర్గంనుండి లోక్‌సభకు పోటీ చెయ్యాలని నిర్ణయించినది. తెలంగాణాలోని మిగతా 13 నియోజక వర్గాలలో ఆధ్యాత్మిక, ప్రజాస్వామ్య సోషలిస్టు భాగాలుకల తెలంగాణా ఉద్యమకారులను బలపరచాలనికూడా సమావేశం తీర్మానించింది.

వాయిదాలపైన ట్రాన్సిస్టర్

నేషనల్ జెమ్

కిడ్నాప్ ఆల్‌వరల్డ్

పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ధర: రు. 185/- రు. 10/- నెలసరి వాయిదాలపైన ప్రతి గ్రామానికి, పట్టణానికి పంపబడును.

ఇంగ్లీషులోనే వ్రాయండి :

A.E. CORPORATION (AB)
POST BOX No 2117:
DELHI-7

ది బేరియం కెమికల్స్ లిమిటెడ్
రిజిస్టర్డు కార్యాలయం
రామవరం

నేడే చూడండి

అతని సంగీతానికి ఒకరు నృత్యంచేస్తే... మరొకరు అతని రాకకు ఎదురుచూస్తారు అపూర్వమైనవినోదం,శ్రావ్యమైనసంగీతం శరీరాన్ని పులకింపజేసే ప్రణయం గల చిత్రం.

పర దేశి

తా॥ ముంతాజ్, విశ్వజిత్, కానన్‌కౌశల్, సుజీత్‌కుమార్ జీవన్, వద్మ, టి. జయశ్రీ.

నిర్మాత దర్శకుడు: కుందన్‌కుమార్

సంగీతం: చిత్రగుప్త

నవరంగ్ ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్ | సుదర్శన్ ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్

ఆశా సికింద్రాబాద్ | మినర్వా సికింద్రాబాద్

షాలిబండ

శో॥ 3 ఆటలు: 3-15, 6-30, 9-30

మరియు లక్ష్మి-వరంగల్

రషీద్‌మెహతా అండ్ కో. రిలీజ్

ప్రత్యేక రాష్ట్రవాదులతో తెలంగాణా విధాయక్ దళ్ ఆవతరణ

కల్వకుర్తి తాలూకాలోని కొన్ని ప్రతిపక్షాల ప్రతినిధుల సమావేశంలో నిర్ణయం

కల్వకుర్తి, జనవరి 3

కల్వకుర్తి తాలూకాలోని ప్రత్యేకతెలంగాణా రాష్ట్రవాదులైన ప్రతిపక్షాల ప్రతినిధులు నేడు తెలంగాణా విధాయక్ దళ్ అనేనూతన పార్టీని స్థాపించారు.

తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ వై. కిష్టారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంయుక్త సోషలిస్టు పార్టీ, జనసంఘం, భారతీయ క్రాంతిదళ్, రిపబ్లికన్‌పార్టి ప్రతినిధులు మరికొంత మంది ఇండిపెండెంటు సభ్యులు పాల్గొన్నారని సమావేశానంతరం శ్రీ కిష్టారెడ్డి ప్రకటించారు.

ఉదయం 9 గంటల నుండి పగలు ఒంటిగంట వరకు ఈ సమావేశం జరిగినది.

నూతనంగా ఏర్పడిన తెలంగాణా విధాయక్‌దళ్‌కు టాక్టర్ డి. కె. రాజపూర్‌ను అధ్యక్షుడుగాను మహమ్మద్ జమాల్‌బీహారీని కన్వీనర్‌గాను ఎన్నుకున్నారు. విధాయక్‌దళ్ పక్షాన తెలంగాణాలోని మొత్తం 14 సీట్లకు ఈ అర్థాంతర ఎన్నికలలో పోటీచెయ్యాలని సమావేశంనిర్ణయించినది.

తిరిగి జనవరి 10న హైదరాబాదులో సమావేశంజరిపి పార్టీ మానిఫెస్టోను, విధానాన్ని నిర్ణయిస్తారు. అవసరమైతే అదే రోజున బహిరంగసభ ఒకటి జరిపి తమ నిర్ణయాన్ని ప్రకటిస్తారు.

పట్టణ ఆస్తులపై పరిమితులకు ఒరిస్సా ప్రభుత్వం వ్యతిరేకత

భువనేశ్వర్, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఒరిస్సాలో పట్టణ ఆస్తులు తక్కువగా ఉన్నందున పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితిని విధించే ప్రతిపాదనను ఒరిస్సా ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నది.

పట్టణ ఆస్తులపై పరిమితులను విధించుతూ కేంద్రప్రభుత్వం శాసనం చేయనున్నందున ఒరిస్సా ప్రభుత్వం ఆ ప్రతిపాదనపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనను సిద్ధంచేసింది. దానిలో ఒరిస్సా రాష్ట్రంలో పట్టణ ఆస్తులని చెప్పదగినవే లేవని పేర్కొనడం జరిగింది.

ప్రతి రాష్ట్రానికి అక్కడ ఆర్థిక భాగోతికి ఇతర పరిస్థితులనుబట్టి ప్రత్యేక సమస్యలున్నాయని కేంద్రం భూములకునంబంధించిన విషయమై శాసనాన్ని చేయడం వల్ల రాష్ట్రాలు వానిలో ఉండే ప్రజలపై ప్రభావం పడుతుందని ఒరిస్సా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. కేంద్రం ఇట్టి శాసనాన్ని చేయడంవల్ల వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందక సంవత్సరాల తరబడి వెనుకగానే ఉండిపోవలసి వస్తుందని కూడా ఒరిస్సా ప్రభుత్వం భావిస్తున్నది.

పట్టణ ఆస్తులపై గరిష్ఠపరిమితిని విధించడం వల్ల కొత్త భవనాల నిర్మాణం పరిశ్రమల స్థాపనకు ప్రజలు ముందుకు రాకుండా అవరోధాలను సృష్టించినట్టు కాగలదని ఒరిస్సా ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు.

ప్రపంచంలో ఈ ఏడాది ప్రత్తి పంట కొరత

వాషింగ్టన్, జనవరి 3

ప్రపంచంలో 1970-71లో ప్రత్తి వినియోగానికి పండేపంట కంటే 10లక్షల బేళ్ళు అదనంగా కావలసి ఉంటుందని అంచనా చేశారు. అమెరికా వ్యవసాయ శాఖలో అంతర్జాతీయ విభాగం వారు తయారుచేసిన ప్రపంచ ప్రత్తి పంట పరిస్థితి సమీక్షలో ఈ విషయం వెల్లడయింది

ఈ సంవత్సరంలో 5,22,00,000 బేళ్ళ ప్రత్తి పండుతుందని అంచనా. 1968-70లో ప్రత్తిపంట 5,14,00,000 బేళ్ళు ఉన్నది. ఈ పెరుగుదల దాదాపు అంతాకూడా అమెరికా, రష్యాలలోనే జరిగింది. ఈ సంవత్సరం 8 కోట్లు ఎకరాలలో ప్రత్తి పంట వేయబడినట్టు అంచనా అంటే 1969-70 కంటె 5,00,000 ఎకరాలు తక్కువ

ప్రపంచంలో ప్రత్తి వినియోగం కొత్త సంవత్సరంలో 5,34,00,000 బేళ్ళు ఎక్కువ అవుతుందని అంచనా.

అయితే, పెరుగుతున్న జవుళి అవసరాలలో ఇటీవల కృత్రిమ దారం ఎక్కువగా వినియోగిస్తున్నారు గనుక, రాను రాను ప్రత్తి పంట తగ్గవచ్చునని ఈ నివేదికలో అభిప్రాయపడ్డారు.

1969 కాలెండర్ సంవత్సరంలో ప్రపంచంలో కృత్రిమ దారం ఉత్పత్తి 1880 కోట్ల పౌన్లు అయింది. పదేళ్ళ పైకాలం నుంచి ఏటా ఏటా దీని ఉత్పత్తి పెరుగుతూనేవస్తున్నది.ఇది 5,66,00000 బేళ్ళ ప్రత్తిలో నుంచి వచ్చే దారానికి సమం. ఇప్పుడు మొదటిసారిగా ప్రపంచంలో ప్రత్తిదారం కంటే, కృత్రిమదారం ఎక్కువ తయారైంది.

1969లో ప్రపంచంలో తయారైన మొత్తం కృత్రిమ దారంలో మూడోవంతు ఒక్క అమెరికాలోనే తయారైంది. కాగా, మరొక మూడో వంతు పశ్చిమ ఐరోపా దేశాలలోను, 16 శాతం జపానులోనూ, కమ్యూనిస్టు దేశాలలో 14 శాతం తయారైంది.

అమెరికా మినహా మిగతా స్వతంత్ర దేశాలలో 1,48,00,000 బేళ్ళ ప్రత్తి పంట ఉంటుందనిఅంచనా. 1969-70లో 2,56,00,000 బేళ్ళు ఉన్నది. మెక్సికో, బ్రెజిల్, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, నైజీరియా,ఇరాన్,అర్జెంటీనా,గ్రీస్, స్పెయిన్ దేశాలలో ఈయేడు పంట బాగా తగ్గిపోవచ్చునట.

జవుళి మార్కెట్టులో కృత్రిమ వస్త్రాల పాటు పెరుగుతూనే ఉన దని అధికారులు చెబుతున్నారు.

ఇండియాలో ప్రత్తి వినియోగంస్థిరంగా ఉంటుందనీ, జపాన్, హాంకాంగ్‌లలో కొంచెం తగ్గవచ్చునని, దూరప్రాచ్య దేశాలలో పెరుగుతుందని అంచనా వేశారు.

1970 ఆగస్టు 1 నాటికి ఉన్న ప్రత్తి నిల్వలు 2,12,00,000 బేళ్ళు. 1969లో ఇదే రోజున ఉన్న నిల్వలు 2,27,00,000 బేళ్ళు. 1966లో ఇది 3,05,00,000 బేళ్లు. 1971 ఆగస్టు 1 నాటికి ఈనిల్వలు 20 లక్షల బేళ్ళు తగ్గవచ్చు.

కార్మికులమధ్య ఐక్యత అవసరమని కార్మికమంత్రి హితవు

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, జనవరి 3

కార్మికులమధ్య ఎటువంటిసిద్ధాంత విభేదాలున్నప్పటికీ, అందరికీ సంబంధించిన సమస్యలపై సమైక్యంగా కృషిచేయాలని రాష్ట్రకార్మికశాఖమంత్రి శ్రీజ.సంజీవరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ఐ.ఎల్.టి.డి. సిబ్బంది సంఘం 24వ వార్షిక సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పై విధంగా సలహా ఇచ్చారు.

కార్మికులలో విభేధాలను యజమానులు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకునే అవకాశం ఉన్నదని ఆయన హెచ్చరించారు.

కార్మిక సంబంధాలబిల్లుపై వస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ బిల్లులో ఏవైనా లోపాలున్న పక్షంలో వాటిని సరిచేయవచ్చునని ఆయన అన్నారు.

పొగాకు పరిశ్రమలో పనిచేసే కార్మికుల వేతన నిర్ణాయక కమిటీ చేసిన సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు.

ఈ సమావేశంలో కేంద్రసివిలిపారుదల శాఖమంత్రి శ్రీ కె.ఎల్.రావుకూడా ప్రసంగించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ టి బాపేశ్వర శర్మ అతిథులకు స్వాగతం చెప్పారు. సంఘం అధ్యక్షులు శ్రీబి.యస్ .మహదేవ్ సింగ్ సభకు అధ్యక్షత వహించారు.

17 నుండి ఢిల్లీలో బల్గేరియన్ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఈ నెల 17 నుండి 24 వరకూ భారత బల్గేరియా సాంస్కృతిక కార్యక్రమంక్రిందన్యూఢిల్లీలోబల్గేరియన్‌చలన చిత్రోత్సవం జరుగుతుంది ఈ ఉత్సవంలో 7 బల్గేరియన్ చిత్రాలను ప్రదర్శిస్తారు. ఈ ఉత్సవానికి కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ్‌సిన్హా ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ చలన చిత్రాలు కలకత్తాలో ఈ నెల 17 నుండి 24 వరకూ మద్రాసులో ఈ నెల 24 నుండి వచ్చేనెల 4 వరకూ, బొంబాయిలో వచ్చే నెల 5 నుండి 11 వరకూ అహమ్మదాబాద్‌లో వచ్చేనెల 12 నుండి 18 వరకూ జరుగుతాయి.

ఈ ఉత్సవాల నిర్వహణ కాలంలో ముగ్గురు బల్గేరియన్ సభ్యులు గల ప్రతినిధి వర్గం భారతదేశం సందర్శిస్తారు.

నూతన పరిస్థితులలో వైజ్ఞానికుల బాధ్యత

ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీవివరణ

బెంగుళూరు, జనవరి 3 (యు. ఎన్. ఐ)

దేశంలోని అనేకసమస్యలకు పరిష్కారాన్ని సాధించడానికి దోహదం చేసే విధంగా దేశంలో సృజనాత్మక కార్యకలాపాలచట్ల ఆసక్తినీ, ఆత్మవిశ్వాసాన్నీ పెంపొందింపచేయడానికికృషిచెయ్యాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు వైజ్ఞానికులను కోరారు.

58వ భారత వైజ్ఞానిక మహాసభలను చేసిన ప్రారంభోపన్యాసంలో వాస్తవాల పట్ల గౌరవాన్నీ, సహిష్ణుతనూ పెంపొందించుకోవాలనికూడా ప్రధాని వైజ్ఞానికులను కోరారు.

పథనమంత్రి ప్రారంభోపన్యాసాన్ని ఆమె హాజరు కానందున మైసూరు గవర్నరు శ్రీ ధర్మవీర చదివారు.

భౌతికమైన జీవితావసర వస్తువులను సమకూర్చుకునే యత్నంలో మానవ విలువలను, వ్యక్తిత్వాన్నీ, శీలాన్నీ కోల్పోకుండా రాపాడటం అనేది భారతీయ వైజ్ఞానికులు ఎదుర్కొనవలసిన గొప్ప సవాలు అని ఆమె అన్నారు.

మానవ అవసరాలు భౌతికావసరాలకు అతీతమైనవని ఆమె వివరించారు. భారత వైజ్ఞానికులు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వాధీనం చేసుకుని మానవుని ఆత్మను శాస్త్ర పరిజ్ఞానానికి కేంద్ర బిందువుగా పరిశోధనలు జరపాలని ఆమె ఉద్బోధించారు.

ఆధునిక సామాజిక వ్యవస్థ, క్రమశిక్షణ మానవుని వ్యక్తిత్వం వికాసంపొందడానికి అనువుగాఉండాలని ఆమెఅన్నారు.

మానవుడు రూపొందించిన శక్తులే అతనిపై రాజ్యం చెయ్యకుండా చూడవలసిన అవశ్యకతను గురించి వివరిస్తూ ఆమె పేదరికంవల్ల ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి శాస్త్ర, సాంకేతిక రంగాలు కేవలం సాధనాలు మాత్రమేనని, ఇతర దేశాల ప్రగతితో మనం కూడా సమాన స్థాయిలో ఉండటానికి వానిని వాడుకోవాలనీ అన్నారు.

జీవితాంతం కృషిచేసి కనుక్కున్న విషయాన్ని నైతం, అందుకు భిన్నమైన నూతన సత్యం తెలియవచ్చినప్పుడు వదలివెయ్యడానికి గొప్ప శాస్త్రజ్ఞుడు సదా సంసిద్ధంగా ఉండాలని ఆమె వివరించారు

మనదేశంలో శాస్త్రజ్ఞులమధ్య అసహిష్ణుత అధికంగా ఉండటాన్ని,అనేకమంది పూర్వీకులు వేసినబాటలనే పట్టుకునిప్రేలడే మనస్తత్వం కలిగిఉండటాన్ని ఆమె విమర్శించారు. మన దేశంలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కాని, ఆధారంలేని సిద్ధాంతాలకు వ్యతిరేకంగాకానిఉద్యమాలు జరగలేదని ఆమె అన్నారు.

మధ్య ప్రాచ్యంలో పాలస్తీనా రాజ్యం ఏర్పాటుకు ప్రతిపాదన

అరబ్-ఇజ్రాయెల్ వివాదం పరిష్కారానికై ఆలోచనలో ఉన్నట్టు వెల్లడి

లండన్, జనవరి 3 (రాయిటర్)

మధ్య ప్రాచ్యంలో శాంతి సాధన నిమిత్తం పాలస్తీనా రాజ్యం ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనకు వచ్చిందని సండే టెలిగ్రాఫ్ పత్రిక ప్రకటించింది.

ఇజ్రాయెల్-అరబ్ దేశాలమధ్య సంప్రతింపులను పునఃప్రారంభించు చేయడానికై సమితిప్రతినిధి డాక్టర్ గున్నార్ జారింగ్ చేస్తున్న ప్రయత్నాలను సండే టెలిగ్రాఫ్ పత్రిక సంపాదకీయ వ్యాఖ్యలో ప్రస్తావించింది. అరబ్-ఇజ్రాయెల్ సంప్రతింపుల గురించి చాలా తక్కువ ఆశాభావం ఉన్నప్పటికి పాలస్తీనా రాజ్యం ఏర్పాటు ప్రతిపాదన ఒకటి కొత్తగా ఆలోచనకు వచ్చిందని, ఇట్టి రాజ్యం ఏర్పాటు అసలే క్లిష్టంగా ఉన్న అరబ్-ఇజ్రాయెల్ వివాదాని, మరింత క్లిష్టం చేయడమో లేక ప్రతిష్టంభన పరిష్కారానికి దోహదపడటమో జరుగవచ్చని ఈ పత్రిక అభిప్రాయపడినది. ఇజ్రాయెల్, అరబ్ దేశాలు ఒకరిని ఒకరు అడుగు పెట్టనివ్వమని వివాదాస్పదమైనవిగా ప్రకటించే పట్టణాలను, భూభాగాలను కలిపి కొత్త రాజ్యంగా ఏర్పాటు చేయడం సిద్ధాంతరీత్యా మైనా కాగలదేమోనని ఈ పత్రిక వ్యాఖ్యానించింది.

టి. ఎన్. జి. ఓ.ల సంఘం పేరు వినియోగించుకొనకుండా కోర్టు ఉత్తర్వు

కె. ఆర్. అమోన్ ప్రచారంపై కె. రామకృష్ణారెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 3

కె. ఆర్. ఆమోన్ ఆయన సహచరులు కొందరు క్రితంనెల 12వ తేదీనుండి తెలంగాణ ఎన్. జి. ఓ.ల సంఘానికి ఎన్నికయిన నాయకులుగా చెప్పుకుంటూ సంఘ ప్రాథమిక సభ్యులలో గందరగోళ స్థితి కల్పించడానికి ప్రయత్నిస్తున్నారని తెలంగాణా ఎన్.జి.ఓ.లసంఘం పేరును దుర్వినియోగం చేస్తున్నారని ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కారణానే టి. ఎన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షులు సిటీసివిల్‌కోర్టునుండి శ్రీ కె.ఆర్. ఆమోన్ ఆయన ఏడుగురు సహచరులు ప్రభుత్వములో సంబంధించిన వ్యవహారాలలో తెలంగాణా ఎన్.జి.ఓ.ల సంఘానికి ప్రాతినిధ్యం వహించకుండా, తెలంగాణా ఎన్. జి.ఓ.ల సంఘంపక్షాన ప్రకటనలు చేయకుండా కరపత్రాలు పంచకుండా తెలంగాణా ఎన్. జి. ఓ.ల సంఘం పేరును బోర్డును వినియోగించుకొనకుండా ఇంజంక్షన్ ఉత్తర్వును తీసుకొని వచ్చారని ఆ ప్రకటనలో శ్రీరామకృష్ణారెడ్డి సూచించారు.

గాంధీజీ బొమ్మల ప్రదర్శనకు గవర్నర్ ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3

జవహర్ బాలభవన్‌లో "గాంధీజీ జీవితం-కొన్ని దృశ్యాలు"అనే ప్రత్యేకమైన బొమ్మల ప్రదర్శనకు రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయిదేశాయి నేడు ప్రారంభోత్సవం చేశారు.

మహాత్మాగాంధీ, జీవితంలోని ముఖ్య ఘట్టాలను స్ఫురింపజేసే 258 పటాలను ఈ ప్రదర్శనకు ఏర్పాటుచేశారు.ఈబొమ్మలను తయారుచేసిన శ్రీమతి రజనీపటేల్ స్వాతంత్ర్య ప్రాప్తికి ముందు పరిస్థితులతోనే కొన్ని బాగాలను ఈ బొమ్మలద్వారా ప్రేక్షకులకు స్ఫురింపజేశారు.

ఈ ప్రదర్శనవల్ల ప్రభావితుడైన రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయిదేశాయి తాను మహాత్మాగాంధీ సాన్నిహిత్యంలో గడిపిన రోజులు గుర్తుకువచ్చాయని చెప్పుకొంటారు.

భారతదేశంలో సాంఘిక విప్లవాన్ని సాధించడంలో గాంధీజీ నిర్వహించిన పాత్రను ఆయన వివరించారు.

ఈ ప్రదర్శనలో విశిష్టమైన కళాత్మకతను ప్రదర్శించ గలిగినందుకు రాష్ట్ర గవర్నర్ శ్రీమతి రజనీపటేల్‌ను అభినందించారు.

హరిజన దేవాలయాలకు తిరుపతి దేవస్థానం విరాళం

తిరుపతి, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఒక్కొక్క హరిజన దేవాలయానికి యాభై వేల రూపాయల చొప్పున రాష్ట్రంలోని అన్ని హరిజన దేవాలయాలకు తిరుపతి దేవస్థాన బోర్డువారి విరాళం లభిస్తుంది.

రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు ఈ విధంగా వీటా నాలుగున్నర లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వాలని తిరుపతి దేవస్థానం బోర్డు నిర్ణయించినది.

అమెరికాలో ఒక హిందూదేవాలయ నిర్మాణానికి ఈ దేవస్థానం బోర్డు ఇరవై వేల రూపాయలు పంపాలని చేసినది.

మహారాష్ట్రలోని 40 స్థానాలకు అధికార కాంగ్రెస్ పోటీ

పంద దరఖాస్తులు అందినట్టు

ఎం.పి.సి.సి. కార్యదర్శి వెల్లడి

బొంబాయి, జనవరి 3 (యు.ఎన్.ఐ)

పార్లమెంటు అర్థాంతర ఎన్నికల్లో బొంబాయిమినహా మహారాష్ట్రలోని మొత్తం 40 స్థానాలనుండి పోటీ చేయడానికై అధికార కాంగ్రెస్‌కు చెందిన పందమంది అభ్యర్థులు దరఖాస్తులు పంపించినట్టు మహారాష్ట్ర అధికార కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శరద్‌పావర్ తెలిపారు.

దరఖాస్తులు పంపినవారిలో ముగ్గురు స్త్రీలు, ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యాలయం మాజీ కార్యదర్శి శ్రీ జి. బి. పట్కే కేంద్ర ప్రభుత్వ సరఫరాశాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్, శ్రీయుతులు మోహన్ ధారియా, తులసీదాస్ జాదవ్, ఎ. వి. పాటిల్ ఉన్నారు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ దరఖాస్తు ఇంతవరకుకూడా అందలేదని ఆయన చెప్పారు.

మహారాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు మూడు రోజుల సమావేశం నేడిక్కడప్రారంభమై అభ్యర్థులజాబితాను పరిశీలించినది. రెండు రోజులలోగా పోటీ చేసే 40 మంది అభ్యర్థుల జాబితాను సిద్ధం చేస్తారు.

విదర్భ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, శ్రీ చవాన్ పార్లమెంటరీ బోర్డు సమావేశానికి హాజరు కాలేదు. ఎం.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వసంత్‌రావ్ పాటిల్, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు ఎస్. బి. చవాన్, పి. కె. సావంత్, ఎస్. కె. వాంఖ్‌డే సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ వసంత్‌రావ్ పాటిల్ ఎన్నికల నర్సు బాల్గొనై ప్రజాసోషలిస్టు పార్టీ, రిపబ్లికన్ పార్టీతో రేపు చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

మహిళలు స్వంతంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనడానికి పథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3

మహిళలు పనిచేయడానికి వీలయిన పరిశ్రమలను నెలకొల్పడానికై ఒకగిల్డును ఏర్పాటు చేయడానికి రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ప్రయత్నిస్తున్నది.

ఈ గిల్డు ద్వారా లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అర్హమైన మహిళలకు స్వంతపరిశ్రమలను ఏర్పాటు చేసుకొనడానికి ఆర్థిక సహాయాన్ని బ్యాంకులనుండి లభింపచేస్తుంది. ఇతరఅవసరసహాయాన్ని కూడా సమకూర్చుతుంది. ఈ పథకం వివరాలను రూపొందించడానికి చర్చలు జరిపే నిమిత్తం ఒక సమావేశాన్ని కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దీనికి ఆంధ్ర మహిళా సభ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్ అధ్యక్షత వహించారు. పథకం ఉద్దేశాలను ఆమె ప్రశంసించారు.

మహిళలు స్వంత పరిశ్రమలను ఏర్పాటు చేసుకొనడానికి వారిలో పొదుపు స్వభావాన్ని పెంపొందింప చేయడానికి తమ పథకం తోడ్పడగలదని కార్పొరేషన్ అధ్యక్షులు సి. మాధవరెడ్డి వివరించారు. మహిళలకు పనులను కల్పించదగిన మొత్తం 51 పరిశ్రమల జాబితాను కార్పొరేషన్ సిద్ధం చేసింది. ఈ 51 పరిశ్రమలలో తయారయే ఉత్పత్తులను లఘు పరిశ్రమల కార్పొరేషన్ విక్రయించి పెట్టగలదు.

చేతివృత్తుల పనివారల గిల్డుకు వలెనే ఈ గిల్డును కూడా పల్లెపల్లికి సమీపంలో ఏర్పాటు చేయడానికి కార్పొరేషన్ సంకల్పించింది. కార్పొరేషన్ రెండు లక్షల వ్యయంతో ఈ పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి పెద్ద షెడ్డును నిర్మించుతుంది.

'జాతీయ స్థాయిలో అధికార కాంగ్రెస్‌లో ఎన్నికల పొత్తులేదు'

సి.పి.ఐ. కార్యకర్తలకు చంద్ర రాజేశ్వరరావు హామీ

విజయవాడ, జనవరి 3 (పి.టి.ఐ)

మితవాద కమ్యూనిస్టుపార్టీ అధికార కాంగ్రెస్‌తో జాతీయ స్థాయిలో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీచంద్రరాజేశ్వరరావు ఇక్కడ నిన్నరాత్రి జరిగిన ఒక సమావేశంలో తమ కార్యకర్తలకు హామీ ఇచ్చినట్టు తెలిసింది.

అధికార కాంగ్రెస్‌లో అనేక మంది అభివృద్ధి నిరోధకులు, మితవాదులు ఉన్నందున్యా వారిని మితవాద కమ్యూనిస్టుపార్టీ ఆయా నియోజక వర్గాలలో ఎదిరిస్తుందనీ కూడా శ్రీ రాజేశ్వరరావు చెప్పినట్టు తెలిసింది.

మితవాద శక్తులు, అభివృద్ధి నిరోధకులు గెలుపొందకుండా చూసే సమిత్తం కొన్ని కొన్ని చోట్ల తమ పార్టీ ఎన్నికల చెర్దుబాట్లు చేసుకుంటుందని ఆయన అన్నప్పారు.

తమకు బలమున్న అన్ని నియోజక వర్గాలలో మితవాద కమ్యూనిస్టుపార్టీ పోటీ చేస్తుందని ఆయన అన్నారు.

ఆరు రాష్ట్రాలనుండి 60 స్థానాలకు జనసంఘ్ పోటీ

న్యూఢిల్లీ, జనవరి 3 (యు ఎన్.ఐ)

మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, త్రిపుర, అస్సామ్, మణిపూర్ రాష్ట్రాలలోని 60 నియోజక వర్గాలనుండి లోక్‌సభకు తమపార్టీ అభ్యర్థులను నిలబెట్టడానికి జనసంఘం పార్లమెంటరీ బోర్డు సమావేశంలో నిన్న నిర్ణయించారు.

పై రాష్ట్రాలలో మొత్తం 136 స్థానాలలో 60 స్థానాలకు మాత్రమే పోటీ చేయాలని బోర్డు నిర్ణయించినది.

మిగతాస్థానాలకు కమ్యూనిస్టేతర ఐక్య సంఘటనలతో ఎన్నికలపొత్తు కుదుర్చుకోవడానికికూడా బోర్డు నిర్ణయించినది.

మధ్యప్రదేశ్‌లో అన్నిస్థానాలకు పోటీ చేయాలనికూడా పార్టీ యోచిస్తున్నది. రద్దయిన లోక్‌సభలో ఈరాష్ట్రం నుండికూడ 10 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు.

ఎన్నికల సర్దుబాట్లను అక్కడక్కడ కుదుర్చుకొనేందుకుకూడా పార్టీ సిద్ధమేనని ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. భండారీ తెలియజేసారు.

ఈసారి సంక్రాంతిని

అత్యంతాకర్షణీయంగా గడవండి

క్రొత్తపండుగ నమూనాలలో

చీరెలు, వస్త్రాలు,
సూటింగులు, షర్టింగులు
మా ఆధునిక షో రూమ్‌కు
ఇటీవలె వచ్చాయి.

మురళీస్

బాంబే డైయింగ్ షో రూమ్

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
ఫోన్: 77933.

సంక్రాంతి పండుగకు

నరిక్రొత్త రంగుల, నమూనాలలో

ఆధునికమైన వస్త్రాలు

ఇచ్చటకు విచ్చేయండి:

మిలన్

బాంబే డైయింగ్ షో రూమ్

బషీర్‌బాగ్, లేడీహైదరీక్లబ్, ఎదుట హైదరాబాద్

చీరెలు: స్వీన్ ఫుల్‌వాయిల్, ఆసియానా, ప్లామెంట్, చిఫ్పాలా (80% పోలిస్టర్ మరియు 20% కాటన్) రెలికా 2×2 ప్రింటెడ్, వగైరా.
సూటింగ్స్: టెరికాట్ మరియు కాటన్.
షర్టింగ్స్: (సాదా మరియు డిజైనులు)
వస్త్రాలు: అందమైన రంగులలోనూ మరియు ప్రింటులలోను. ఫర్నిషింగ్ వస్త్రాలు మరియు టవల్సు వగైరా.

(H.A.)

సంక్రాంతి పండుగకు

ఆకర్షణీయమైన రంగులు నమూనాలలో క్రొత్తగా వచ్చినవి.

మోడి ఫ్యాబ్రిక్స్

సూటింగ్స్: టెరిన్ మరియు టెరికాట్
షర్టింగ్: టెరిన్, టెరికాట్ మరియు కాటన్
చీరెలు: 644 నైలాన్ జార్జెట్, ఫ్యూర్ సిల్క్, చిఫ్పాన్, కోటా, ప్రింట్ నిట్టెడ్ వగైరా.

మరియు

సాదా, ప్రింటెడ్ వస్త్రాలు టర్కిష్‌టవల్స్ కూడా లభిస్తాయి.

మా 20% తగ్గింపు కౌంటరు వద్ద కొనండి

మీకు అవసరమైన వస్త్రాలు ఎన్నికకు ఇక్కడకు విచ్చేయండి:

మోడి ఫ్యాబ్రిక్స్

రిటేల్ షో రూమ్

బషీర్‌బాగ్, లేడీహైదరీ క్లబ్ ఎదుట, హైదరాబాద్
ఫోన్: 36665

(H.A.)

ఆకాశవాణి — మంగళవారం 5-1-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ(740 కిలో హై.)
62.50 మీ (4800 కిలో హై.)
ఉ॥ 6.25 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోహై.)
ఉ॥ 8-00 నుండి 9-30 వరకు
42.02 మీ (7140 కిలో హై.)
ఉ॥ 9-45 నుండి సా॥ 5-15 వరకు
62.50 మీ (4800 కిలో హై.)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-50 సుతిమాల 7-00 తెలుగులోవార్తలు 7-15 చిత్రసీమ 7-30 కర్ణాటక సంగీతం 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మ॥ 12-05 చిత్రసీమ 12-20హిందీ పాఠము 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడనుండిరిలే) 1-30 ఆంగ్లములోవార్తలు 1-40చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 హిందూస్థానీ సంగీతం 5-55 ప్రసారవిశేషాలు 6-00ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి ధరలు, వాతావరణం 7-00 తెలుగులో వార్తలు 7-15 వ్యవసాయం, గృహనిర్వహణ 7-30 రాగానుభవం: కాంభోజి (3) 8-00 పరిచయ పత్రం 8-30 మీరు కోరినపాటలు 8-45 హిందీలో వార్తలు (కడప, విశాఖ పట్టణాలు మాత్రమే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 కర్ణాటక సంగీతం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

333-3 మీ (900 కిలో హై.)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5-55 నుండి రా॥ 11-05 వరకు

విశాఖపట్నం

322.6మీ (930 కిలోహై.)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

హైదరాబాదు-బి

217.4 మీ (1380 కిలో హై.)
ఉ॥ 6-00 వందేమాతరం 6-10భక్తి సంగీత్ 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 వృందా కె. అల్కా (